E-Paper.prajagonthukadigital.net

# ప్రజా గొంతుక

సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ

డిజిటల్ పత్రిక




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 బులిటెన్ : 129 (కాంప్లిమెంటరీ కాపీ) 17-3 - 2024 పేజీలు : 14

Digital Edition

## ప్రధాని మోడీ సభకు భద్రత కట్టుదిట్టం..

# బందోబస్తు విధుల్లో 3,900 పోలీసులు



వివరాలు 2లో



## ఇది చరిత్రలో గొప్ప ఘట్టం

# సామాజిక న్యాయం పాటించాం :జగన్

వచ్చే ఎన్నికల్లో అభ్యర్థుల జాబితా చరిత్రలో నిలిచిపోయే ఘట్టం. ఈ స్థాయిలో మార్పులు చేయగలిగిన ధైర్యం ఎవరికీ ఉండకపోవచ్చు అని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఇంత ధైర్యం ఉందని, ప్రజల మీద ఆ మేరకు నమ్మకం ఉందని కూడా చెప్పడానికి సంతోషపడుతున్నానని ఆయన అన్నారు. -మిగతా2లో




హైదరాబాద్: 'మార్పు కావాలి.. కాంగ్రెస్ రావాలి' అనే నినాదంతో ప్రజల వద్దకు వెళ్లామని.. ప్రస్తుతం తాము ప్రజల్లోనే ఉన్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజాపాలనకు రేపటితో వంద రోజులు పూర్తికానున్న నేపథ్యంలో మంత్రులతో కలిసి సీఎం మీడియాతో మాట్లాడారు. "గత పదేండ్ల పాలనలో వందేండ్ల విధ్వంసం కేసీఆర్ ప్రభుత్వం చేసింది. వివరాలు 2లో




## -కవిత అరెస్టు: కేసీఆర్ మౌనం : రేవంత్ రెడ్డి

హైదరాబాద్: కవిత అరెస్టు విషయంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. "కవిత అరెస్టును కేసీఆర్ ఖండించలేదు. ఆయన మౌనాన్ని ఏవిధంగా అర్థం చేసుకోవాలి. ఆమె అరెస్టుపై కేసీఆర్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎందుకు మౌనంగా ఉన్నారు. -మిగతా2లో




## జమ్మూకశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు.. సీఈసీ క్లారిటీ..

లోక్‌సభ ఎన్నికలతోపాటు జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని తొలుత ప్రచారం సాగింది. అయితే ఈ విషయంపై కేంద్ర ఎన్నికల సంఘం క్లారిటీ ఇచ్చింది. -మిగతా2లో

## బీఆర్ఎస్‌కు షాక్..

## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న మరో బీఆర్ఎస్ ఎంపీ




బీఆర్ఎస్ పార్టీకి మరో పెద్ద షాక్ తగిలింది. బీఆర్ఎస్ పార్టీకి చెందిన వరంగల్ సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్ కాంగ్రెస్‌లో చేరారు. నిన్న సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయిన దయాకర్.. 2లో

## పజాస్వామ్యంలో అతిపెద్ద పండుగ వచ్చేసింది...

# ఎన్నికల షెడ్యూల్ పై ప్రధాని మోదీ స్పందన

నేడు లోక్ సభ, 4 రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికల షెడ్యూల్ ప్రకటన ఎన్నికలకు ఎన్డీయే కూటమి సర్వసన్నద్ధంగా ఉందన్న ప్రధాని మోదీ తమ పరిపాలన ఆధారంగా ప్రజల వద్దకు వెళతామని వెల్లడి

కేంద్ర ఎన్నికల సంఘం నేడు లోక్ సభ, నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, వివిధ రాష్ట్రాల్లో 26 ఉప ఎన్నికలకు షెడ్యూల్ ప్రకటించింది. దీనిపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ప్రజాస్వామ్యంలో అతి పెద్ద పండుగ వచ్చేసిందని పేర్కొన్నారు. లోక్ సభ ఎన్నికలు-2024 తేదీలను ఈసీ ప్రకటించిందని తెలిపారు. బీజేపీ-ఎన్డీయే కూటమి ఎన్నికలకు సర్వసన్నద్ధంగా ఉందని మోదీ సమరశంఖం పూరించారు. 2లో



## ప్రధాని మోడీ సభకు భద్రత కట్టుదిట్టం.. బందోబస్తు విధుల్లో 3,900 పోలీసులు

అమరావతి, ఆంధ్రప్రభ : చిలకలూరి పేట బొప్పూడి వద్ద ఆదివారం జరిగే ప్రజాగళం సభకు ప్రధాని నరేంద్రమోడీ హాజరుకానున్న నేపథ్యంలో పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టింది. ప్రధాని హాజరై తిరిగి వెళ్లేవరకు పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించేలా డీజీపీ కెవి రాజేంద్రనాధ్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

దీనిలో భాగంగా ఐజీ పాలరాజు నేతృత్వంలో భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. బందోబస్తు విధుల్లో మొత్తం 3,900 మంది పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొంటున్నారు. మోదీ రాక సందర్భంగా గుంటూరు రేంజ్ ఐజి పాలరాజు పర్యవేక్షణలో పల్నాడు జిల్లా ఎస్పీ వై. రవిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రధాని ల్యాండ్ అయ్యే హెలిప్యాడ్ వద్ద నుంచి వేదిక వరకు శనివారం వీవీఐపి కాన్వాయ్ ట్రయిల్‌రన్ నిర్వహించారు.

బందోబస్తు విధులకు హాజరయ్యే మొత్తం 3,900 మంది పోలీసుల్లో 6 గురు ఎస్పీలు, 11 మంది అడిషనల్ ఎస్పీలు, 27 మంది డిఎస్పీలు, 82 మంది సిఐలు, 256 మంది ఎస్ఐలు, 800 మంది ఏఎస్ఐ/హెడ్ కానిస్టేబుళ్ళు, 1218 మంది కానిస్టేబుళ్ళు, 280 మంది మహిళా పోలీసు కానిస్టేబుళ్ళు, 639 మంది హెూంగార్డులు, సుమారు 353 మంది ఆర్మ్‌డ్ రిజర్వు బలగాలు, 149 మంది ప్రత్యేక పోలీసు బలగాలు పాల్గొంటున్నాయి.

# రాజకీయాలతో సంబంధంలేనిదేమీ ఉండదు..

%రాజకీయాలతో సంబంధంలేనిదేమీ ఉండదు..సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం), దాని భాగస్వామ్య సంఘాలు, ఎనిమిది పర్యాయాలు లోక్‌సభ సభ్యునిగా ఎన్నికైన హన్నన్ మొల్లాను, ఏడాదికిపైగా నడిచిన రైతుఉద్యమంలో కీలక వ్యక్తిగా గుర్తించాయి. భారతదేశంలోనే అతిపెద్ద రైతు సంఘమైన ఆలిండియా కిసాన్ సభకు ఆయన ఆఫీస్‌బేరర్. ఏడాదికాలం పాటు కొనసాగిన నిరసనల్లో 700 పైగా రైతులు తమ ప్రాణాలు కోల్పోయారు. మూడు వివాదాస్పద రైతుచట్టాల్ని రద్దు చేయడంలో ఎస్‌కేఎం విజయం సాధించింది. కనీస మద్దతు ధరను చట్టబద్ధం చేసే మార్గాల్ని చర్చించేందుకు, హామీ ఇచ్చే విధంగా సేకరణ హామీకి ఉద్దేశించబడిన కమిటీని కూడా ప్రభుత్వంతో ఏర్పాటు చేయించింది.

'ఫ్రంట్ లైన్' ప్రతినిధి టీ.కే.రాజ్యలక్ష్మికిచ్చిన ఇంటర్వ్యూలో ఆ ఉద్యమంపై అనేక అంశాలు వివరించారు. విషయ ప్రాధాన్యత రీత్యా దాన్ని పాఠకులకు అందిస్తున్నాం %--%సంపాదకుడు.



ఫ్రంట్ లైన్: ప్రస్తుత రైతు ఆందోళన దశను మీరెలా చూస్తారు?

హన్నన్ మొల్లా: స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయడానికి ప్రభుత్వం తిరస్కరించినపుడు, దేశ వ్యాప్తంగా ఉన్న 500 రైతు సంఘాలు అక్టోబర్ 2020లో సమస్య ఆధారిత ఉద్యమం ప్రారంభిం చాయి. మూడు వ్యవసాయ చట్టాల రద్దు తక్షణ సమస్య. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులపై ఆధార పడి కనీసమద్దతు ధరకు చట్టబద్ధ మైన హామీ పొంద డమనేది మరో ముఖ్యమైన డిమాండ్. పెట్టుబడి ఖర్చులు బాగా పెరిగిపోతున్నాయి. పెట్టు బడి ఖర్చుల అదుపుకు హామీ ఇవ్వాల్సింది ప్రభు త్వమే. వ్యవసాయం ఇతర పరిశ్రమల లాంటిది కాదు. ఇతర ఉత్పత్తులకు గరిష్టంగా రిటైల్ ధర ఉంటుంది. అంతకుమించి ఎవరూ చెల్లింపులు చెయ్యకూడదు. మేం కేవలం కనీస మద్ధతు ధర, సేకరణ హామీ కోసం మాత్రమే అడుగుతున్నాం. ఈ ఏడాది మేం ఫిబ్రవరి 16న గ్రామీణ బంద్‌ను నిర్వహిం చాలని పిలుపునిచ్చాం, కానీ కొన్ని రైతు గ్రూప్‌లు ముందు కెళ్ళి ఫిబ్రవరి 13న ఢిల్లీ చలోకు పిలుపు నిచ్చాయి.

కనీస మద్ధతు ధర కోసం ఒక చట్టబద్ధమైన చట్రం ఏర్పాటు చేయాలనేది మా మొదటి డిమాండ్. ఇది 20 ఏండ్లుగా మేం చేస్తున్న డిమాండ్. భారతీయ జనతా పార్టీ అనేక సందర్భాల్లో, తన ఎన్నికల ప్రణాళికలో సైతం తాను స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేస్తానని చెప్పింది. చట్టాల్ని ఉపసంహరించుకునే తన ఉద్దేశ్యాన్ని ప్రభుత్వం ప్రకటించినప్పుడు మేము తిరిగి ధర్నాకు వెళ్ళాం. పదకొండు రోజుల తర్వాత ప్రభుత్వం మమ్ముల్ని ఒక సమావేశానికి పిలిచింది, అక్కడ ఇతర డిమాండ్లను చర్చించారు. ఏడవ డిమాండ్ %--% లఖీంపూర్ ఖేరీలో నలుగురు రైతుల మరణంలో పాత్రను పోషించిన హెూంశాఖ సహాయ మంత్రి అజరు మిశ్రా తేనీ ని బర్తరఫ్ చెయ్యాలి.

వ్యవసాయ శాఖామంత్రితో రాతపూర్వకంగా చేసుకున్న ఒప్పందంలో ఆరు డిమాండ్లు భాగంగా ఉన్నాయి. మూడేండ్లు గడిచిపోయాయి కానీ ప్రభుత్వం మాతో చేసుకున్న ఒప్పందం అమలు ప్రక్రియలో ఒక అంగుళం కూడా ముందుకు వెళ్ళలేదు. గతేడాది మార్చి నెలలో రామ్ లీలా మైదానంలో నిర్వహించిన ఒక పెద్ద ప్రదర్శనలో ఈ ఒప్పందం గురించి ప్రభు త్వానికి గుర్తుచేశాం. గవర్నర్ల కార్యాలయాల ముందు 72 గంటల ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిం చాం. జనవరి 26,2023 నాడు దేశ వ్యాప్త ంగా ట్రాక్టర్ల ప్రదర్శనను నిర్వహించాం. ఫిబ్ర వరి 16,2024న మా చివరి కార్యాచరణ గ్రా మీణ బంద్‌ను, ఫిబ్రవరి 26న ట్రాక్టర్ల ప్రదర్శనను నిర్వహించాం, ఈ రెండు కార్యక్ర మాలు కూడా చాలా శాంతియుతంగా జరిగా యి.

కేంద్ర కార్మిక సంఘాలు ఫిబ్రవరి 16 పిలుపు కు మద్ధతు పలికాయి. మేమెలాంటి కొత్త డిమాండ్లను అదనంగా చేర్చలేదు. బంతి ఇప్పటికీ కూడా ప్రభుత్వ కోర్టులోనే ఉంది. మా నిరసన విధానం ఎప్పుడూ క్రమశిక్షణతో, ప్రజాస్వామికంగా, శాంతియుతంగానే జరుగుతుంది. మాకు ఒక జాతీయ కమిటీ ఉంది, ప్రతీ మూణ్ణెళ్ళకోసారి ఒక జనరల్ బాడీ సమావేశం జరుగుతుంది. ఎస్‌కేఎం ఒక సజీవమైన ఉద్యమం. అందువల్లనే మేం ప్రజల నుంచి విశాలమైన మద్దతును పొందుతున్నాం.

విభజించు, పాలించు అనే ప్రభుత్వ ఆటతో రైతు ఉద్యమం చీలిపోయిందని మీరు భావిస్తున్నారా?

ఏడాదిపాటు నడిచిన మా నిరసన కార్యక్రమాల తరువాత ఎస్‌కేఎం నుండి ఇద్దరు నాయకులు వెళ్లి పోయారు. వారిలో ఒకరికి ఆర్ఎస్ఎస్‌తో చాలా సన్నిహితమైన సంబంధాలున్నాయి. మాకేమీ అభ్యంతరం లేదు. ఆశ్చర్యకరమైన విషయమేమంటే, ఈ ఇద్దరు నాయకుల ప్రాతినిధ్యంలో ఏర్పడిన కొన్ని విభాగాల గ్రూపులతో సంప్రదింపులు జరపడానికి ప్రభుత్వం సిద్ధపడి, ఎస్‌కేఎం ప్రాతినిధ్యంలో ఉన్న పెద్ద అఖిల భారత కమిటీని అడ్డుకుంది. అఖిల భారత రైతు మరియు కిసాన్ సంఘాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 40 మంది మాలో ఉన్నారు. మొత్తంగా 2020-21లో మేం పదకొండుదఫాలుగా ప్రభుత్వం తో చర్చలు జరిపాం. ఆ తర్వాత మూడేండ్ల పాటు మమ్ముల్ని చర్చలకు పిలువలేదు కానీ విడిపోయిన గ్రూపులతో చర్చలు జరిపేందుకు ప్రభుత్వం ముగ్గురు మంత్రుల్ని చండీఘర్ పంపింది. ప్రభుత్వ పన్నాగంలో చిక్కుకోవద్దని మేము ఆ సంఘాల వారిని హెచ్చరిం చాం. అందుకే, ప్రభుత్వ నిబంధనల్ని అంగీకరించిన తర్వాత వెంటనే ఇవ్వజూపిన (ఆఫర్) దానిని వెంటనే తిరస్కరించారు. ప్రాథమిక సమస్యల్ని పరిష్కరించ లేదు. మీడియా కూడా మా శాంతియుతమైన నిరసన విధానాల్ని పట్టించుకోలేదు.

ప్రస్తుత దశకు నాయకత్వం వహిస్తున్న వారు కూడా తమను తాము ఎస్ కేఎంగానే పిలుచుకుం టున్నారు కానీ "రాజకీయేతర" అనే పదాన్ని అదనంగా జోడిస్తున్నారు.

"రాజకీయేతర"గా పిలువబడేది ఏదీ లేదు. అది ప్రజల్ని మోసం చేస్తుంది.ప్రభుత్వం ప్రాతినిధ్యం వహించే ఒక రాజకీయ అస్తిత్వంతో మేం రాజకీయ రహితంగా ఎలా పోరాడగలం? మా డిమాండ్లే, మా రాజకీయం.

కానీ "పార్టీ" రాజకీయం కాదు. ఎస్ కేఎం ఓ రాజకీయ సంస్థ కాదు. ఔను, మేం అప్పటికే అఖిల భారత గ్రామీణ బంద్‌ను నిర్వహించాలని సమిష్టిగా కార్యా చరణ ప్రణాళికను రూపొందించుకున్నాం కాబట్టి మేము "ఢిల్లీ చలో" పిలుపుకు దూరంగా ఉన్నాం, ఇది వాస్తవం.

కానీ ఎలాంటి వారైనా నిరసన వ్యక్తం చేసే హక్కును కలిగి ఉండడాన్ని మేం సమర్థిస్తాం. ఒకవేళ ప్రభుత్వం రైతుల పై దాడులు చేస్తే మేము ఖచ్చితంగా ఖండిస్తామనేది కూడా స్పష్టం చేస్తున్నది.

వ్యవసాయాధారిత వ్యవసాయాన్ని నాశనంచేసి, కార్పోరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సాహించడమే ప్రభుత్వ విధా నం. మూడు వ్యవసాయ చట్టాల్ని ఉపసంహ రిం చుకున్నారు కానీ ఆ చట్టాల సారం మాత్రం బడ్జెట్‌లో యధావిధిగానే ఉంది. వ్యవసాయం లో కార్పొరేట్ పెట్టుబడి 3 శాతం మాత్రమే. అలాంటి కొద్ది మొత్తం పెట్టుబడితో కార్పొరేట్ రంగం మొత్తం అదుపు చేయాలనుకుంటోంది.

## ఇది చరిత్రలో గొప్ప ఘట్టం సామాజిక న్యాయం పాటించాం :జగన్

వచ్చే ఎన్నికల్లో అభ్యర్థుల జాబితా చరిత్రలో నిలిచిపోయే ఘట్టం. ఈ స్థాయిలో మార్పులు చేయగలిగిన ధైర్యం ఎవరికీ ఉండకపోవచ్చు అని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఇంత ధైర్యం ఉందని, ప్రజల మీద ఆ మేరకు నమ్మకం ఉందని కూడా చెప్పడానికి సంతోషపడుతున్నానని ఆయన అన్నారు.

కాగా, ఇడుపులపాయలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల ప్రకటన అనంతరం సీఎం జగన్ మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో దాదాపు 81 స్థానాల్లో ఎమ్మెల్యేలు , 18 ఎంపి స్థానాల్లో అభ్యర్థుల మార్పు జరిగిందని వివరించారు. దాదాపుగా 50 శాతం స్థానాల్లో మార్పులు చేశామని, . ఇది కూడా చరిత్రలో నిలిచిపోయే ఘట్టమేనని, ఈ స్థాయిలో మార్పులు చేయగలిగిన ధైర్యం ఎవరికీ ఉండకపోవచ్చేమో. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ధైర్యం ఉందని, ప్రజల మీద ఆ మేరకు నమ్మకం ఉందని కూడా చెప్పడానికి సంతోషపడుతున్నా అని వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి అన్నారు.

### టిక్కెట్లు రానోళ్లందరికీ సముచిత స్థానం

సీట్లు మారిన నాయకులు , టికెట్ రాని నాయకులకు మనస్ఫూర్తిగా చెబుతున్నా. రాబోయే రోజుల్లో దేవుడి దయతో, ప్రజలందరి ఆశీస్సులతో మన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వాళ్లందరికీ సముచిత స్థానం ఇస్తూ ఏదో ఒక రూపంలో దగ్గరకు తీసుకునే కార్యక్రమం జరుగుతుందని వాళ్లందరికీ భరోసా ఇస్తున్నా అన్నారు. కనీవినీ ఎరుగని విప్లవాత్మక మార్పులతో ఈ ఐదు సంవత్సరాల పాలన జరిగిందని, రూ.2.70 లక్షలకోట్లు నేరుగా బటన్ నొక్కడం, ఎక్కడా లంచాలు, వివక్ష లేకుండా నేరుగా అక్కచెల్లెమ్మల కుటుంబాల ఖాతాల్లోకి డబ్బులు జమ చేశామని వివరించారు.

### లంచాలు.. వివక్ష లేని సంక్షేమం మనది

రాష్ట్ర చరిత్రలో ఇది ఎప్పుడూ చూడలేదు. ఎప్పుడూ జరగని ఘట్టం. లంచాలు లేకుండా ఇవ్వడం సాధ్యమేనా? వివక్ష లేకుండా ఇవ్వగలుగుతారా? అనే పరిస్థితి నుంచి కాదు.. ఇది సాధ్యమే అని 5 సంవత్సరాల పరిపాలనలో గ్రామ స్థాయిలో గ్రామ సచివాలయాలు, 50-60 ఇళ్లకు వాలంటీర్ వ్యవస్థ తీసుకుని రావడం, వీటన్నిటి ద్వారా పారదర్శకత, లంచాలు, వివక్షకు చోటు లేని వ్యవస్థలో రూ.2.70 లక్షల కోట్లు అక్కచెల్లెమ్మల కుటుంబాల ఖాతాల్లోకివెయ్యడం అనేది దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ విషయంగా గుర్తుండిపోతుందని వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి వివరించారు.

### మాటల్లోనే కాదు.. చేతల్లోనూ సామాజిక న్యాయం

ఈ ఒక్కటే కాకుండా గ్రామాలు మారాయి, గ్రామాల్లో పరిస్థితులుమారాయి, స్కూళ్లు, ఆస్పత్రులు బాగుపడ్డాయి. వ్యవసాయం బాగుపడింది. మహిళాసాధికారిత జరిగింది. సామాజిక న్యాయం మాటలకు కాదు.. మొట్టమొదటిసారిగా సాధ్యమే అని చేసి చూపించిన ప్రభుత్వంగా ఈరోజు వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం నిలబడిందని సీఎం జగన్ స్పష్టం చేశారు. వీటన్నిటివల్ల ప్రస్ఫుటమైన మార్పులు ప్రతి గ్రామంలో కనిపిస్తున్నాయి. ఈ మార్పులన్నింటి వల్ల దేవుడి ఆశీస్సులతో మళ్లీప్రమాణ స్వీకారం చేస్తాం. సామాజిక న్యాయం అన్నది ఇంకా గొప్ప స్థాయిలోకి తీసుకుని పోయే అడుగులు కూడా వేస్తాం అని వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి అన్నారు.

## ప్రజాస్వామ్యంలో అతిపెద్ద పండుగ వచ్చేసింది... ఎన్నికల షెడ్యూల్ పై ప్రధాని మోదీ స్పందన

నేడు లోక్ సభ, 4 రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికల షెడ్యూల్ ప్రకటన

ఎన్నికలకు ఎన్డీయే కూటమి సర్వసన్నద్ధంగా ఉందన్న ప్రధాని మోదీ

తమ పరిపాలన ఆధారంగా ప్రజల వద్దకు వెళతామని వెల్లడి

కేంద్ర ఎన్నికల సంఘం నేడు లోక్ సభ, నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, వివిధ రాష్ట్రాల్లో 26 ఉప ఎన్నికలకు షెడ్యూల్ ప్రకటించింది. దీనిపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ప్రజాస్వామ్యంలో అతి పెద్ద పండుగ వచ్చేసిందని పేర్కొన్నారు. లోక్ సభ ఎన్నికలు-2024 తేదీలను ఈసీ ప్రకటించిందని తెలిపారు. బీజేపీ-ఎన్డీయే కూటమి ఎన్నికలకు సర్వసన్నద్ధంగా ఉందని మోదీ సమరశంఖం పూరించారు. తాము అందించిన సుపరిపాలన, వివిధ రంగాలకు తాము అందించిన సేవల ఆధారంగా ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అడుగుతామని వివరించారు.

### ప్రజలు ఆ దరిద్రగొట్టు పాలన వదిలించుకున్నారు.

పదేళ్ల కిందట, మేం ప్రభుత్వం ఏర్పాటు చేయకముందు... ఇండియా కూటమి చేతిలో తాము మోసపోయామని భావించిన ప్రజలు, ఆ కూటమి దరిద్రగొట్టు పాలనకు చరమగీతం పాడారు. ఫలానా రంగంలో స్కాం జరగలేదు అనకుండా, ప్రతి ఒక్క రంగంలోనూ కుంభకోణాలకు పాల్పడ్డారు. తమ అనారోగ్యకర ప్రభుత్వ విధానాలతో దేశాన్ని భ్రష్టు పట్టించారు. దాంతో అంతర్జాతీయ సమాజం కూడా భారత్ ను దూరంగా ఉంచింది. ఆ తర్వాత ఏం జరిగిందో మీకు తెలుసు. బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం రావడం, దేశం అద్భుతమైన మలుపు తీసుకుంది.

### చిత్తశుద్ధి ఉన్న ప్రభుత్వం ఏం చేయగలదో నిరూపించాం

140 కోట్ల మంది ప్రజలతో పరిపుష్టమైన దేశం అభివృద్ధి పరంగా కొత్త రికార్డులు సృష్టిస్తోంది. మనం ప్రపంచంలోనే ఐదో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాం. కోట్లాది మంది ప్రజలు దారిద్ర్యం నుంచి విముక్తి పొందారు. మా పథకాలు దేశంలోని అన్ని ప్రాంతాలకు అందుతున్నాయి. అన్ని వర్గాలను సంతృప్తి పరచడం గొప్ప ఫలితాలను ఇచ్చింది. చిత్తశుద్ధి, నిబద్ధత, చెప్పింది చేసే సామర్థ్యం ఉన్న ఓ ప్రభుత్వం ఏమి చేయగలదో భారతదేశ ప్రజలు కళ్లారా చూశారు. అందుకే ప్రజలు మా నుంచి ఇంకా ఆశిస్తున్నారు. ఈ కారణంగానే దేశంలోని మూలమూలలా అన్ని వర్గాల ప్రజలు అబ్ కీ బార్... 400 పార్ (ఈసారి 400 సీట్లు) అని ముక్తకంఠంతో నినదిస్తున్నారు.

వీళ్లింకా మారలేదు

మన ప్రతిపక్షం ఇప్పటికీ అరాచకత్వాన్నే నమ్ముకుంది. వాళ్ల దగ్గర పోరాడేందుకు తగిన అంశాలే లేవు. వారు చేయగలిగిందల్లా... మనల్ని తిట్టడం, ఓటు బ్యాంకు రాజకీయాలు చేయడం. వారి కుటుంబ రాజకీయాలు, సమాజాన్ని విచ్ఛిన్నం చేసే ప్రయత్నాలు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. వారి అవినీతి చిట్టా కూడా ఘనంగానే ఉంది. అలాంటి నాయకత్వాన్ని ప్రజలు కోరుకోవడం లేదు. మేం ఈ ఎన్నికల్లో గెలిచి మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు చేశాక చేయాల్సిన పని చాలా ఉంది. ఈ పదేళ్ల కాలం అంతా గతంలో 70 ఏళ్లు పాలించిన వారి డొల్లలను పూడ్చడానికే సరిపోయింది. ముఖ్యంగా, భారత్ ఆత్మ నిర్భరత సాధిస్తుందన్న ఆత్మవిశ్వాసాన్ని ప్రజల్లో నెలకొల్పాల్సిన అవసరం ఉంది. ఈ స్ఫూర్తి ఆధారంగానే అభివృద్ధి చేస్తాం.

### మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడమే లక్ష్యం

దారిద్ర్యం, అవినీతిపై పోరాటాన్ని మరింత వేగవంతం చేస్తాం. సామాజిక న్యాయానికి మరింత ప్రాముఖ్యతనిస్తాం. ఇక మా లక్ష్యం భారత్ ను ప్రపంచంలోనే మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలపడమే. యువత కలలను సాకారం చేసేందుకు మరింతగా పాటుపడతాం. మరో వెయ్యేళ్ల పాటు భారత్ ఘనంగా వెలిగిపోతుందన్న దివ్యమైన దృశ్యాన్ని నేను స్పష్టంగా చూడగలుగుతున్నాను. రానున్న ఐదేళ్లలో ఈ దిశగా సమష్టి కృషితో భారతదేశ సర్వతోముఖాభివృద్ధికి అవసరమైన రోడ్ మ్యాప్ ను రూపొందించడం మా ముందున్న కర్తవ్యం.

### అదే నా బలం

ప్రజల ఆశీస్సులే నాకు బలం. ముఖ్యంగా పేదలు, రైతులు, యువత, నారీ శక్తి అందించే దీవెనల ద్వారా నాకు శక్తి లభిస్తుంది. నేను కూడా మోదీ కుటుంబ సభ్యుడ్నే అని ప్రజలు చెబుతుంటే నాలో ఆనందం తాండవిస్తుంది. అంతేకాదు, వికసిత భారత్ ను నిర్మించడానికి మరింత గట్టిగా కృషి చేసేలా నాకు ఉత్సాహాన్ని అందిస్తుంది. మనం అనుకున్నది సాధించే శకం ఇది... మనందరం కలిసికట్టుగా లక్ష్యాన్ని అందుకుందాం" అని పిలుపునిచ్చారు.

## వందరోజుల మా పాలన సంతృప్తినిచ్చింది : రేవంత్ రెడ్డి

%నవతెలంగాణ హైదరాబాద్: 'మార్పు కావాలి.. కాంగ్రెస్ రావాలి' అనే నినాదంతో ప్రజల వద్దకు వెళ్లామని.. ప్రస్తుతం తాము ప్రజల్లోనే ఉన్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజాపాలనకు రేపటితో వంద రోజులు పూర్తికానున్న నేపథ్యంలో మంత్రులతో కలిసి సీఎం మీడియాతో మాట్లాడారు. "గత పదేండ్ల పాలనలో వందేండ్ల విధ్వంసం కేసీఆర్ ప్రభుత్వం చేసింది. రాష్ట్రాన్ని పూర్తిగా అప్పుల ఊబిలోకి తోసేసింది. గతంలో సీఎం దర్శనమే మహాభాగ్యం అన్నట్టు ఉండేది. మా వంద రోజుల పాలన సంపూర్ణ సంతృప్తినిచ్చింది. అధికారం చేపట్టిన 24 గంటల్లోనే తొలి హామీ అమలు చేశాం. మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని వినియోగించుకుంటున్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్ల పథకాన్ని ప్రారంభించాం. 3 నెలల్లో 30 వేల ఉద్యోగాలు ఇచ్చి చరిత్ర సృష్టించాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం టీఎస్‌పీఎస్సీని అవినీతికి అడ్డాగా మార్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రక్షాళన చేపట్టాం. ఉచిత విద్యుత్ హామీ అమలులో భాగంగా 38 లక్షల జీరో బిల్లులు అందజేశాం. ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు లక్ష్యంగా పనిచేశాం. పన్ను ఎగవేతదారులపై కఠినంగా వ్యవహరించి.. ఆదాయాన్ని స్థిరీకరించాం" అని తెలిపారు.

## కవిత అరెస్టు: కేసీఆర్ మౌనం : రేవంత్ రెడ్డి

హైదరాబాద్: కవిత అరెస్టు విషయంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. "కవిత అరెస్టును కేసీఆర్ ఖండించలేదు. ఆయన మౌనాన్ని ఏవిధంగా అర్థం చేసుకోవాలి. ఆమె అరెస్టుపై కేసీఆర్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎందుకు మౌనంగా ఉన్నారు. దాని వెనక వ్యూహం ఏంటి? గతంలో ఈడీ వచ్చాక మోడీ వచ్చేవారు.. కానీ నిన్న మాత్రం మోడీ, ఈడీ కలిసే వచ్చారు. కేసీఆర్ కుటుంబం, బీజేపీ మద్యం కుంభకోణాన్ని నిరంతర ధారావాహికలా నడిపించారు. ఈ అరెస్ట్ బీజేపీ, బీఆర్ఎస్ ఆడుతున్న డ్రామా. ఎన్నికల షెడ్యూల్‌కు ఒక రోజు ముందు జరిగిన ఈ పరిణామాన్ని ఏమని అర్థం చేసుకోవాలి? 12 స్థానాల్లో కాంగ్రెస్ గెలుస్తుందని సర్వేలన్నీ చెబుతున్నాయి. మమ్మల్ని దెబ్బతీసేందుకు బీజేపీ %--% బీఆర్ఎస్ చిల్లర రాజకీయాలు చేస్తున్నాయి. ఈ అరెస్టు ఎన్నికల స్టంట్. రాష్ట్రానికి మోడీ చేసిందేమీ లేదు. ప్రధానిగా ఆయన చౌకబారు ప్రకటనలు చేయడం సరికాదు. తెలంగాణను అవమానించిన మోడీకి ఇక్కడ ఓట్లు అడిగే అర్హత లేదు" అని రేవంత్ మండిపడ్డారు.

## బీఆర్ఎస్‌కు షాక్.. కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న మరో బీఆర్ఎస్ ఎంపీ



బీఆర్ఎస్ పార్టీకి మరో పెద్ద షాక్ తగిలింది. బీఆర్ఎస్ పార్టీకి చెందిన వరంగల్ సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్ కాంగ్రెస్‌లో చేరారు. నిన్న సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయిన దయాకర్.. ఇవ్వాల హైదరాబాద్ గాంధీభవన్లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి కొండా సురేఖ సమక్షంలో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే గోషామహల్ బీఆర్ఎస్ నేత నందకిశోర్ వ్యాస్ కూడా హస్తం కండువా కప్పుకున్నారు.మరోవైపు బీజేపీకి చెందిన మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి శుక్రవారం నాడు సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా, రాష్ట్ర ప్రభుత్వానికి సలహాదారు (క్రీడా వ్యవహారాలు)గా జితేందర్‌రెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేసింది.

## జమ్మూకశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు.. సీఈసీ క్లారిటీ..

లోక్‌సభ ఎన్నికలతోపాటు జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని తొలుత ప్రచారం సాగింది. అయితే ఈ విషయంపై కేంద్ర ఎన్నికల సంఘం క్లారిటీ ఇచ్చింది. భద్రతా కారణాల దృష్ట్యా కశ్మీర్‌లో ఒకేసారి రెండు ఎన్నికలు నిర్వహించడం సాధ్యం కాదని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ స్పష్టం చేశారు. సార్వత్రిక ఎన్నికల తర్వాత అక్కడ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని చెప్పారు. ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి అభ్యర్థికి భద్రత కల్పించడం చాలా ముఖ్యమైన అంశమన్నారు.

పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్ పైనా రాజీవ్ కుమార్ స్పందించారు. జమ్మూకాశ్మీర్ పునర్ వ్యవస్థీకరణ చట్టాన్ని ప్రస్తావించారు. ఈ చట్టం ప్రకారం జమ్మూకాశ్మీర్ లో 107 అసెంబ్లీ స్థానాలున్నాయని తెలిపారు. అందులో 24 స్థానాలు పాక్ ఆక్రమిత కాశ్మీర్ ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. నియోజకవర్గాల డీలిమిటేషన్ కమిషన్ నివేదికలో సీట్ల పరంగా మార్పులున్నాయని తెలిపారు. ఈ అంశంపై స్పష్టత తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు.

జమ్మూకశ్మీర్‌లోని అన్ని రాజకీయ పార్టీలు సార్వత్రిక ఎన్నికలతో పాటు అసెంబ్లీ ఎన్నికలను కూడా నిర్వహించాలని డిమాండ్ చేశాయని రాజీవ్ కుమార్ వెల్లడించారు. ప్రస్తుతం జమ్మూ కాశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతం. అయితే రాష్ట్రానికి హెూదాను పునరుద్ధరించాలని సుప్రీంకోర్టు కేంద్రాన్ని ఆదేశించింది. సెప్టెంబర్ 30, 2024లోగా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఈసీకి సూచించింది.

## కడతెరగని కరువుకు కనబడని బరువుకు ఆసరై నిలిచిన గొప్ప వ్యక్తి తోటకూరి శ్రీనన్న



-నిరుపేద ఆడపడుచు పెళ్లికి ఆర్థిక సహాయం

పెద్దవంగర మార్చి 16( ప్రజా గొంతుక )

స్వార్థ రాజకీయానికి నిస్వార్థ రాజకీయానికి నిలువెత్తు నిదర్శనం ఆపదలో ఉన్న అంటే ఆరడుగుల దూరంలో ఉన్న అరక్షణం ఆలస్యం చేయని నీ గుణం చాలా గొప్పది అన్న అవధులు లేని నీ సేవ గుణానికి మేము ఎంత చేసిన చాలా తక్కువే అన్న అలాంటి మాకు నువ్వు దొరకడం చాలా అదృష్టకరం అన్న అవుతాపురం గ్రామంలోని గద్దల స్వామి రేణుక.ప్రథమ పుత్రిక పెళ్లిరోజు సందర్భంగా మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తోటకూరి శ్రీనివాస్ 5,116- రూపాయలను ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బొమ్మరబోయిన రవి,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గద్దల స్వామి,సుధాకర్,గోపాల్, బొమ్మరిబోయిన ప్రభాకర్,సోమయ్య,ఆలేటి మధు,వెంకటేష్,సురేష్,హరీష్,సంపత్,రమేష్,వీరేష్,రోహిత్,మహిళా అధ్యక్షురాలు రేణుక,మైనార్టీ సెల్ అధ్యక్షురాలు ఎండి సమీనా,మల్లమ్మ,సత్తయ్య,ఎండి హెూలీమియా,గ్రామ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కాసోజు సోమాచారి,తదితర కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పలువురిని కలిసిన గోశాల ఫౌండేషన్ సభ్యులు



ప్రజా గొంతుక/సుల్తానాబాద్:

సుల్తానాబాద్ పట్టణం శ్రీ పెరిగిద్ద ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద గల శ్రీధర్మశాస్త్ర గోశాల ఫౌండేషన్ సభ్యులు సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి ,సుల్తానాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ కట్ల వేణుమాధవ్ లను మర్యాదపూర్వకంగా కలిసి గోమాత ప్రతిమను అందజేసి,శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సుల్తానాబాద్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు కు గోశాల సంబంధించిన పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లగా వారు సానుకూలంగా స్పందించి,అట్టి సమస్యలకు పరిష్కారానికి తమ వంతు సహకారాలు అందిస్తామని, మన హిందూ సాంప్రదాయాల్లో గోమాతకు ఎంతో ప్రాధాన్యత ఉందని అటువంటి గోమాత ను కాపాడుకునే భాగంలో మా వంతు సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా అన్నారు .ఈ కార్యక్రమంలో గోశాల వ్యవస్థాపక అధ్యక్షుడు బండారి సూర్య ,గోశాల సభ్యులు గుండా రవీందర్, జక్కి రమేష్, నల్ల వెంకటేష్, నాగిశెట్టి నగేష్, తమనవేని సతీష్, ఎనగందుల శివకృష్ణ. కనుకుట్ల రవి ,సురేష్ శర్మ , హరీష్ పటేల్, రాందాస్ పాల్గొన్నారు.





## పోరాట యోధునికి కొవ్వొత్తులతో నివాళి.

ప్రజా గొంతుక న్యూస్/ఎలిగేడు



ఎలిగేడు మండల కేంద్రంలోతాడిత పీడిత పేద వర్గాల కోసం నిరంతరం పోరాడిన పోరాటయోధుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గౌడ జన హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర కొండయ్య గౌడ్ కు ఆయన అభిమానులు శుక్రవారం రాత్రి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

## మల్దకల్ మండలంలో పలు వివాహాలకు హాజరైన జడ్పీ చైర్ పర్సన్ సరితమ్మ



ప్రజా గొంతుక గద్వాల టౌన్.................

గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల పరిధిలోని పావనంపల్లి గ్రామంలో , పాల్వాయి గ్రామంలో పలు వివాహ వేడుకలలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ హాజరై నూతన దంపతులకు

**అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు.**

వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్వాల రాజశేఖరరెడ్డి, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, నాగేంద్ర యాదవ్,భాస్కర్ రెడ్డి,పెద్దపల్లి శివ,డి.ఆర్ ముని,రామకృష్ణ, కుమార్ రెడ్డి,రవి,ఉల్వ నరసింహులు,చంద్రన్న,సామి,శివయ్య,రవి తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల లో 18న ట్రాఫిక్ ఆంక్షలు..

ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల/ రాయికల్




ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 18న జగిత్యాల లో బహిరంగ సభ సందర్భంగా పలు ఏరియాల్లో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని జిల్లా ఎస్పీ తెలిపారు.

జిల్లా కేంద్రం లోనికి ఆదివారం సాయంత్రం ను%శీ%డి సోమవారం సాయంత్రం వరకు భారీ వాహనాల అనుమతి లేదు అన్నారు.

ఆదివారం, సోమవారం ఎటువంటి డ్రోన్లు పట్టణంలో ఎగురవేయడానికి అనుమతి లేదు అన్నారు. అదే రోజు %బూజ% పరీక్ష ఉండటంతో విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు వీలైనంత త్వరగా చేరుకొవాలని సూచించారు.

**ట్రాఫిక్ డైవర్షన్.**

కరీంనగర్ నుండి నిజామాబాద్ వైపు వెళ్లే వాహనాలు ధరూర్ పెద్ద కెనాల్ బైపాస్ ద్వారా కోరుట్ల వైపు వెళ్ళవలసి ఉంటుంది.

నిజామాబాద్ నుండి కరీంనగర్ వైపు వెళ్లే వాహనాలు తాటిపల్లి బైపాస్ ద్వారా ధరూర్ పెద్ద కెనాల్ మీదుగా వెళ్ళవలసి ఉంటుంది.

ధర్మపురి నుండి కరీంనగర్ వైపు వెళ్లేవారు తమ వాహనాలను పొలాస నుండి తిమ్మాపూర్ బైపాస్ మీదుగా, ధరూర్ పెద్ద కెనాల్ వైపు వెళ్ళవలసి ఉంటుంది.

కరీంనగర్ నుండి ధర్మపురి వైపు వెళ్లేవారు తమ వాహనాలను ధరూర్ పెద్ద కెనాల్ వైపు నుండి తిమ్మాపూర్ బైపాస్ మీదుగా పొలాస వైపు వెళ్ళవలసి ఉంటుంది.

ధర్మపురి నుండి నిజామాబాద్ వైపు వెళ్లే వాహనాలు పొలాస నుండి తిమ్మాపూర్ బైపాస్ మీదుగా, ధరూర్ పెద్ద కెనాల్ బైపాస్ ద్వారా కోరుట్ల వైపు వెళ్ళవలసి ఉంటుంది.

**ప్రధాని మోదీ బహిరంగ సభ కు వచ్చే వారికీ పార్కింగ్.**

నిజామాబాద్ , కోరుట్ల, రాయికల్, నుండి వచ్చేవారు లింగంపేట రోడ్డు,బీట్ బజార్, మార్కెట్ యార్డ్ లో తమ వాహనాలను పార్కింగ్ చేసుకోవలసి ఉంటుంది.

కరీంనగర్ వైపు నుండి వచ్చేవారు మెడికల్ కాలేజ్ ,ఎక్సబిషన్ గ్రౌండ్, దర్మశాల పార్కింగ్ ప్లేస్ లో తమ వాహనాలను పార్కింగ్ చేసుకోవలసి ఉంటుంది.

ధర్మపురి, సారంగాపూర్, గొల్లపల్లి వైపు నుండి వచ్చే వారు ఓల్డ్ బస్టాండ్ వద్ద గల మినీ స్టేడియం లో తమ వాహనాలను పార్కింగ్ చేసుకోవలసి ఉంటుంది.

జగిత్యాల కు వచ్చే వాహనదారులు పైన తెలిపిన ట్రాఫిక్ అంశాలను గమనించి పోలీస్ వారికి సహకరించగలరని కోరుచున్నాము.

# లోక్ అదాలత్ లో ఇరు వర్గాలకు సమన్యాయం

జూనియర్ సివిల్ జడ్జి ప్రియాంక

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్





లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలకు సమన్యాయం జరుగుతుందని సుల్తానాబాద్ మున్సిఫ్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి జి.ఎస్.ఎల్. ప్రియాంక అన్నారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్ట్ ఆవరణలో శనివారం లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి ప్రియాంక మాట్లాడుతూ, క్షణికావేశంలో చేసిన నేరాలకు కోర్టుల చుట్టూ తిరిగి వ్యయప్రయాసాలకు గురికాకుండా రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవచ్చునని, ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించబడ్డ కేసులలో ఇరువర్గాలకు న్యాయం జరుగుతుందనీ అన్నారు. వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పకుండా పాటించాలని, మద్యం తాగి వాహనాలు నడపడం నేరమని అన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపిన వాహనదారులకు గత వారం రోజుల నుండి ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసి పెద్ద ఎత్తున జరిమానాలు విధించినట్లు తెలిపారు. ఈ లోక్ అదాలత్ లో పలు క్రిమినల్, చెక్ బౌన్స్ , కుటుంబ తగాదాలు, భార్యాభర్తల వివాదాలు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులకు సంబంధించి 230 కేసులను పరిష్కరించునట్లు తెలిపారు. పలువురు న్యాయవాదులు వివిధ చట్టాలపై కక్షదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్, ఏపిపి శ్యాం ప్రసాద్, ఏజిపి మేకల తిరుపతిరెడ్డి, లోక్ అదాలత్ సభ్యులు ఆలూరి శ్రీనివాసరావు, సుల్తానాబాద్, జూలపల్లి, శ్రీరాంపూర్ ఎస్ఐ లు శ్రవణ్ కుమార్, శ్రీధర్, ఓంకార్ యాదవ్ లతో పాటు పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# లెప్రసీ సర్వే పెండింగ్ డబ్బులు తక్షణమే చెల్లించాలి: సీఐటీయూ

## జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య

ప్రజా గొంతుక / మర్రిగూడ ప్రతినిధి నక్క సిరియాళ



మర్రిగూడ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు మర్రిగూడ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆశల సమస్యలపై లెప్రసీ సర్వే బిల్లుల చెల్లింపు గురించి పీహెచ్సీలో డాక్టర్ ప్రణయ్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ ఆశా వర్కర్స్ గత ప్రభుత్వం ఆదేశించినటు వంటి సర్వేను అనేక కష్టనష్టాలను కోర్చి అత్యంత జయప్రదంగా నిర్వహించారు. కానీ వారికి గత రెండు సంవత్సరాలు లెప్రసీ సర్వే పెండింగ్ బిల్లు ఇవ్వలేదు. సర్వే చేసిన బిల్లులే రాలేదు మళ్లీ ఇప్పుడు సర్వే చేస్తున్నారు, కాబట్టి పెండింగ్ బిల్లు వెంటనే ఇవ్వాలని,అలాగే లెప్రసీ సర్వే చేసే టైమును మార్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకురాలు ఏర్పుల పద్మ, పగడాల బాలమణి, ఆంబోతు రోజా పాల్గొని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

# పల్లె దవాఖానను సందర్శించిన జడ్పీ చైర్ పర్సన్ సరితమ్మ

ప్రజా గొంతుక గద్వాల టౌన్.......................



గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల పరిధిలోని పాల్వాయి గ్రామం లోని పల్లె దవాఖాన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరితమ్మ సందర్శించారు.అనంతరం ఈ దవాఖానాలో ఉన్న అవసరమైన వారికి అందజేసే మందులను పరిశీలన చేయడం జరిగింది. ప్రతిరోజు సమయ పాలన పాటించి గ్రామస్థులకు అందుబాటులో ఉండాలని జడ్పీ చైర్ పర్సన్ సరితమ్మ డాక్టర్ నవీన్ కు సూచించారు..

వీరి వెంట నాయకులు అల్వాల రాజశేఖరరెడ్డి, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, నాగేంద్ర యాదవ్,భాస్కర్ రెడ్డి,పెద్దపల్లి శివ,డి.ఆర్ ముని,రామకృష్ణ, కుమార్ రెడ్డి,రవి,ఉల్వ నరసింహులు,చంద్రన్న,శివయ్య,రవి తదితరులు ఉన్నారు.

# నాగారం హనుమాన్ ఆలయ కమిటీ బాధ్యతల స్వీకరణ

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



**రాయికల్ పట్టణంలోని నాగరాం హన్మాన్ ఆలయానికి నూతన కమిటీ చైర్మన్ మరియు సభ్యులు భాధ్యత స్వీకారోత్సవ కార్యక్రమాన్ని ఆలయంలో స్వామి ఎదుట ప్రత్యేక వేదమంత్రాలతో సాక్షిగా ప్రత్యేక పూజాలు నిర్వహించి ఆలయ ఈవో విక్రమ్ గౌడ్ చేతుల మీదిగా సత్కరించి వేదపండితులు ఆశ్వీర్వచనాలు అందజేశారు ఆలయ చైర్మన్ దాసరి గంగాధారి ,సభ్యులు కల్లెడ రాజు రాయిళ్ల ప్రభాకర్ ,నారంశెట్టి మనోజ్ .ఓజెల్లా రాజారెడ్డి నోముల జ్యోతి .సందెలు గణేష్ లకు నియామక పత్రాలు అందజేశారు అనంతరం మాజీ ఆలయ చెర్మన్ సత్యనారాయణ కు నూతన కమిటీ సభ్యులు వీడ్కోలు సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో అర్చకులు భరత్ శర్మ,సతీష్ శర్మ ,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్ ,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మ్యాకల అనురాధ కొయ్యడి మహిపాల్ ,ఎద్దండి దివాకర్ ,బాపురాపు నర్సయ్య ,కటుకం రాజేశం బత్తిని నాగరాజ్ ,కాటిపల్లి రాం రెడ్డి ,రాజేష్ ,ఎండి షాకీర్ ,రాకేష్ నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.**

# టీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన తెలంగాణ బంధు పిలుపు అర్ధరహితం

అన్నం ప్రవీణ్., తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకులు, కాకతీయ యూనివర్సిటీ లా కళాశాల విద్యార్థి.
ప్రజాగొంతుక/హుజురాబాద్/జమ్మికుంట

%ఖజ=% కుమార్తె ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గారు లిక్కర్ స్కాంలో నిన్న %జుణ% అధికారులు అరెస్టు చేసి ఢిల్లీకి తరలించిన సందర్భంగా %దీ=వా% పార్టీ నాయకులు ఈరోజు తెలంగాణ బంధు పిలుపునివ్వడాన్ని తెలంగాణ ఉద్యమకారునిగా తీవ్రంగా ఖండిస్తున్నా.,

అత్యంత నీచమైన సారా కేసులో ఢిల్లీ ప్రభుత్వ పెద్దలకు వందలాది కోట్ల ముడుపులిచ్చి వేలాది కోట్లు వెనుకేసుకున్న కల్వకుంట్ల కవిత గారి అరెస్టుకి తెలంగాణ సమాజానికి తెలంగాణ ప్రజలకు ఏం సంబంధం ఉందో చెప్పాల్సిన బాధ్యత తెలంగాణ బందుకు పిలుపునిచ్చిన %దీ=వా% పార్టీ నాయకుల మీద ఉంది.

తెలంగాణ ఉద్యమకారునిగా కాకతీయ యూనివర్సిటీ లా కాలేజ్ విద్యార్థిగా %దీ=వా% పార్టీని సూటిగా ప్రశ్నిస్తున్న కల్వకుంట్ల కవిత గారికి ఢిల్లీ లిక్కర్ దందా మరియు పది సంవత్సరాలు అధికారం అడ్డుపెట్టుకొని తెలంగాణ రాష్ట్రంలో స్కీముల పేరుతో అనేక స్కాములు చేసి అక్రమాలు దౌర్జన్యాలతో లక్షలాది కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి అభివృద్ధి నడ్డి విరిచి ఇవాళ %దీ=వా% పార్టీ నాయకత్వం %ఖజ=% కుటుంబ స్థితి విలాసవంతంగా మారింది., రాష్ట్ర ఏర్పాటుకు ముందు కిరాయి ఇండ్లలో మీకు 10 సంవత్సరాల అధికార కాలంలో మిద్దెలు మేడలు అంతస్తులు బంజారహిల్స్ లో అర్ధ ఎకరంలో ఇల్లు ఇంతటి విలాసవంతమైన జీవితం మీకు ఎలా వచ్చిందో ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకొని తెలంగాణ సమాజానికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం మీద ఉంది.,

మరి మీకంటే రెట్టింపు స్థాయిలో తెలంగాణ ఉద్యమ సమయంలో నిస్వార్ధంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం సహజంగా ఉద్యమం చేసి తెలంగాణ6 ఉద్యమాన్ని భుజాల మీద మోసిన ఉద్యమకారుల మరియు అమరవీరుల కుటుంబాల పరిస్థితి, ఎందుకు అత్యంత దయనీయమైన పరిస్థితిలో ఉందో, మీ పరిస్థితి ఎందుకు విలాసవంతమైన స్థితిలో ఉందో తెలంగాణ సమాజానికి సమాధానం చెప్పాలి. ఇదంతా అక్రమార్జన అధికార దుర్వినియోగంతోనే సాధ్యమైంది.

యావత్తు తెలంగాణ సమాజం కుటుంబాల పరిస్థితులు బిఆర్ఎస్ పదేళ్ళ పాలనలో అత్యంత గోరంగా అన్నీ రంగాల్లో వెనక్కి నెట్టబడ్డాయి దీనికీ పూర్తి బాధ్యత వహించి తెలంగాణ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని బిఆర్ఎస్ పార్టీని డిమాండ్ చేస్తున్నాం.,



కవిత అరెస్ట్ అంటే ఇవాళ కేవలం బీజేపీ పార్టీ సంవత్సర కాలంగా కవిత నిందితురాలిగా సారా దందా చేసినట్టుగా ఆదారాలు ఉన్న, ఆమె ఈ లిక్కర్ దందాకు సంబంధించి పది రకాల ఫోన్లు మార్చిందని పది రకాల సిమ్ములు మార్చిందని ఆరోపణలు చేసి ఆధారాలు సేకరించిన బిజెపి పార్టీ ఆమెను అరెస్టు చేయడానికి సంవత్సర కాలం పాటు ఎందుకు కాలయాపన చేసిందో బిజెపి పార్టీ చెప్పాలి ఇవాళ కేవలం లోలోపల టిఆర్ఎస్ బిజెపి ఒక్కటే కానీ %వీూ% ఎన్నికల్లో టిఆర్ఎస్ బిజెపి ఒక్కటి కాదు అని చూపించి తెలంగాణ సమాజాన్ని మళ్ళి ఒకసారి తప్పుదోవ పట్టించడం కోసమే ఇవాళ తద్వారా ఎంపీ ఎన్నికల్లో ఓట్లు రాబట్టుకోవడం కోసమే కవిత అరెస్టు చూపిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం. బీజేపి లోపాయికారి ఒప్పందంతో సంవత్సర కాలంగా అరెస్ట్ చేయకుండా ఇప్పుడు తమ రాజకీయ లబ్ధి కోసమే ఈ చర్యకు పూనుకొని మేమే ముందు బీఆర్ఎస్ నాయకుల్ని అరెస్టు చేశామని తెలంగాణ సమాజంలో ఈ ఎన్నికల ముందు సెంటిమెంట్ ని పెంచే ప్రయత్నం బీజేపి పార్టీ చేస్తుందని అన్నం ప్రవీణ్ విమర్శించారు.

బిఆర్ఎస్, బిజేపి రెండు పార్టీలు ఒకటే, ఇప్పుడు ఎన్నికల్లో ఓట్ల కోసం కొత్త నాటకానికి ఈరెండు పార్టీలు తెర లేపాయని, ఆ రెండు పార్టీల నాటకాలను విద్యార్థులు, యువకులు, మేదావులు, కవులు, యావత్తు తెలంగాణ సమాజం తిప్పికొట్టాలని అన్నం ప్రవీణ్ తెలిపారు.

తెలంగాణ సమాజం జాగ్రత్తగా గమనించి అప్రమత్తంగా ఉండి ., తెలంగాణలో గత అరాచక ఆకృత్యాల బీఆర్ఎస్ పార్టీకీ బుద్ధి చెప్పి, కాంగ్రెస్ పార్టీకీ అవకాశం ఇచ్చి, ప్రజా ప్రభుత్వాన్ని నిర్మించుకున్నాం.,

ఇప్పుడు కూడా అంతే అప్రమత్తంగా ఉండి దేశంలో ప్రస్తుతమున్న దేశాన్ని అదోగతి పాలు చేస్తున్న బిజెపి పార్టీకీ తగిన బుద్ధి చెప్పి దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెచ్చుకొని దేశ ఔన్నత్యాన్ని కాపాడుకుందామని అన్నం ప్రవీణ్ కోరారు.

# ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ కు నిరసన గా ధర్నా

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

రాయికల్ పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద తెరాస శ్రేణులు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్ట్ కు నిరసనగా నల్ల జెండాలతో ధర్నా చేశారు రోడ్డుపై బైఠాయించగా అరగంట సేపు రాకపోకలు ఆగిపోయాయి కేంద్ర ప్రభుత్వం నిరకుత్వంతో కేసీఆర్ కుటుంబంపై కక్ష్యా కట్టి ఎమ్మెల్సీ కవితను అకారణంగా అరెస్ట్ చెయ్యడం సరికాదని మోడీ తీరు సరికాదని అన్నారు,అన్యాయంగా ఆడబిడ్డను శుక్రవారం పూట అరెస్ట్ చెయ్యడం మోడీ బ్లాక్ మెయిల్ రాజకీయాలకు నిదర్శనమని తక్షణం అరెస్ట్ వెనక్కు తీసుకోవాలని బేషరతుగా విడుదల చెయ్యాలని డిమాండ్ చేసారు ఇలాగె కక్ష్యపూరిత చర్యలకు పూనుకుంటే బిజెపి నాయకులను ఊళ్లలో తిరుగనీయం అని అన్నారు

**అంబులెన్స్ కు దారి**

ధర్నా కార్యక్రమంలో అంబులెన్స్ రెండు సార్లు రాగ అంబులెన్స్ కు ధర్నా నుండి లేచి మరి అంబులెన్స్ కు దారి ఇచ్చి మానవత్వం చాటుకున్నారు ధర్నా ఉధృతంగా జరుగుతున్నప్పటికిని మానవత్వం చాటుతూ దారి ఇవ్వడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు

పోలీసులు జోక్యంతో విరమణ

దాదాపు అరగంట పైగా సాగిన దర్నావలన ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగింది లారీ లు, కారు లు,ఆటోలో రోడ్లపై నిలిచిపోయాయి పోలీసులు కలుగ చేసుకుని ధర్నా



విరమించారు

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోల శ్రీనివాస్,మండల పరిషత్ అధ్యక్షురాలు లావుడ్య సంధ్యారాణి ,జెడ్పీటిసి అశ్విని జాదవ్ ,పురపాలక సంఘం రాయికల్ చైర్మన్ మోర హన్మండ్లు ,వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి ,కౌన్సిలర్ తురగ శ్రీధర్ ,సాయి కన్నక మహేందర్,ఎంపిటిసి నాగరాజ్ ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉదయశ్రీ ,చల్ల సురేష్ ,శ్రీరాముల సత్యనారాయణ ,సురేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ లను పూర్తి చేయండి

ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి. రాజు. ఋ-
ప్రజా గొంతుక గద్వాల టౌన్

జోగులాంబ గద్వాల జిల్లా కార్యాలయంలో ఎం సి హెచ్ సెంటర్ సిబ్బందికి, ఆశా కార్యకర్తల కు ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్లపై ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి. రాజు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ప్రతి ఆశా కార్యకర్త పరిధిలో ఉన్న నెల నెల బీపీ షుగర్ వారికి ఫాలో అప్స్ , కొత్త వారిని ప్రభుత్వ, ప్రైవేటు నందు గుర్తించాలని తద్వారా ఈ నమోదులు పెరుగుతాయని తెలిపారు. అదేవిధంగా బిపి షుగర్ వారికి ప్రతి ఒక్కరికి పరీక్షలు చేసిన తర్వాతనే మందులు పంపిణీ చేయాలని తెలిపారు . అదేవిధంగా పాలియేటివ్ కేర్, ఎల్డర్ లి కేర్, ఎన్ సి డి క్లినిక్, మానసిక, హెల్త్ తదితర విభాగాలు జిల్లా ఆసుపత్రిలో ఉన్నాయని వీటి గురించి తమ తమ పరిధిలో ఉన్న వారికి తెలియజేసి వీటిని ఉపయోగించుకునే విధంగా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ శ్యామ్ సుందర్, మక్బూద్ ,హెల్త్ సూపర్వైజర్ లక్ష్మి, ఏఎన్ఎంలు గ్రేస్, లక్ష్మి, ఆశ



కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలు అనంతరం భోజనం పంపిణీ చేసిన బుసిరెడ్డి ఫౌండేషన్

ప్రజా గొంతుక ప్రతినిధి నక్కల లింగారెడ్డి

ప్రజల గుండెచప్పుడు-వైష్ణవి కన్స్ట్రక్షన్స్ అధినేత మరియు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్-బుసిరెడ్డి పాండురంగారెడ్డి నేనున్నానంటూ భరోసా కల్పిస్తూమనోధైర్యం చెప్పి

అండగా వుంటా అన్ని విధాలా ఆదుకుంటా అని అంత్యక్రియలు అనంతరం భోజనాలు పంపిస్తున్న బుసిరెడ్డి పాండురంగారెడ్డి నల్గొండ జిల్లా,నాగార్జునసాగర్ నియోజకవర్గం,త్రిపురారం మండలం,పెద్ద దేవులపల్లి గ్రామ వాస్తవ్యులు అయినటువంటి జినకల అంజయ్య వయస్సు **79**సంవత్సరాలు స్వర్గస్తులు అయ్యినారని కొప్పు సోమయ్య ద్వారా మాకు తెలియజేయగానే ఆ కుటుంబానికి అండగా బుసిరెడ్డి ఫౌండేషన్ వారు అంత్యక్రియలు అనంతరం భోజనాలు పంపించడం జరిగింది.ఆర్థికంగా ఇబ్బందివున్న నిరుపేద కుటుంబాలకి మన బుసిరెడ్డి ఫౌండేషన్ ఎల్లపుడు అన్నదానం చేయడానికి సిద్ధంగా ఉంటుందని బుసిరెడ్డి పాండురంగారెడ్డి పిలుపునిచ్చారు.సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ **9581742356** కు సంప్రదించవలసినదిగా కోరడమైనది.బుసిరెడ్డి పాండురంగారెడ్డి గారు మాట్లాడుతూ అన్నదానం కోటిగోవుల దాన ఫలితంతో సమానమైనది దానాలన్నింటిలో కెల్లా అన్నదానం మిన్న మనిషిని పూర్తిగా సంతృప్తి




పరచేది ఒక్క అన్నదానం మాత్రమే.భగవంతుడు ఇచ్చిన సంపదలో మనిషి బ్రతికివున్నన్ని రోజులు అహంబ్రహ్మాస్మి భావనతో నాలో దైవత్వాన్ని అలవరుచుకొని దానధర్మాలు చేస్తున్నాను అని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు.నలుగురిని ఆదరిద్దాం అనే సదుద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

# చెరువు తూము తీసే నాథుడే లేడా...!



ముజాహిద్ పూర్ అన్నదాతల ఆర్తనాదాలు.. పట్టించుకునే అధికారులు లేరు
కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా హెచ్ఆర్పీసీ హూస్సైని మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్ పూర్ గ్రామంలోని అక్కమ్మ చెరువు ఆయకట్టు పరిధిలో 300ల ఎకరాల వరి పంట సాగు చేయడం జరిగిందని హెచ్ఆర్పీసీ హూస్సైని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వరి నాట్లు వేసి నెల రోజులు అవుతుంది కానీ కొందరు రాజకీయ నాయకులు తమ మాట చెల్లబాటు కోసం ఇరిగేషన్ అధికారులకు ఫోన్ల ద్వారా బెదిరించడం జరుగుతుంది. అధికార పార్టీ మనుషులం మాకు ఇన్ఫర్మేషన్ ఇవ్వకుండా తూము ఎలతీస్తావు మరియు మా తీర్మనం లేకుండా నీటిని ఎల విడుదల చేస్తున్నవు అనడం వలన ఇరిగేషన్ అధికారులు తూము తీయడానికి భయపడి నీటిని సక్రమముగా విడుదల చేయకపోతున్నారు. దీని వలన పంటలకు సాగునీరు అందక 15 రోజుల నుండి పంటలు మొత్తము ఎండి పోయే దశకు చేరుకున్నయని గ్రామ రైతులు వాపోయారని పేర్కొన్నారు.ఇప్పుడు పంచాయత్ రాజ్ స్పెషల్ ఆఫీసర్ పీరియడ్ కాబట్టి ఇప్పుడు స్పెషల్ ఆఫీసర్ పర్మిషన్ చాలు అని,ఇప్పటి కైన సంభందిత అధికారులు స్పందించి చర్యలు తీసుకొని వెంటనే నీటిని విడుదల చేయాలని జిల్లా మానవ హక్కుల పరిరక్షణ కమిటీ తరపున హూస్సైని జిల్లా అధికారులను కోరారు.

# ఎమ్మెల్సీ కవిత అరెస్టు తీరుపై పెద్దపల్లిలో బీఆర్ఎస్ నాయకులు నిరసన



ప్రజా గొంతుక న్యూస్/ పెద్దపల్లి జిల్లా/16

భారత రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఎమ్మెల్సీ శ్రీమతి కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టును నిరసిస్తూ. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ పక్షపాత వైఖరిని ఖండిస్తూ...పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి గ ఆదేశాల మేరకు

పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే దాసరి ఆధ్వర్యంలో. పెద్దపల్లి పట్టణంలోని బస్టాండ్ సమీపంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద జాతీయ రహదారిపై పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమం నిర్వహించాయి.ఐటి, ఈడి, సీబీఐ లాంటి కేంద్ర ప్రభుత్వ సంస్థలను ప్రతిపక్ష పార్టీలను అణచివేసేందుకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని వారు విమర్శించారు.అక్రమ కేసులను ఎత్తివేసేంతవరకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాక్షేత్రంలో పోరాటం కొనసాగిస్తామని వారు తెలిపారు.హాజరైన నియోజకవర్గ బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# చిన్నారి సాత్విక ను ఆశీర్వదించిన చిలువేరు సమ్మయ్య గౌడ్



ప్రజా గొంతుక/ కేసముద్రం/ మార్చి/16

కేసముద్రం మండలం బేరువాడ గ్రామంలో ముదిగిరి సాంబయ్య సుమలత దంపతుల కూతురు చిరంజీవి సాత్విక నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారికి నూతన వస్త్రాలు బహుకరించి ఆ దేవుడు ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆశీర్వదించారు.సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాంగ్రెస్ మండల నాయకులు చెలివేరు సమ్మయ్య గౌడ్. ఈ కార్యక్రమంలో సమ్మి గౌడ్ ఫౌండేషన్ గౌరవ సలహాదారులు సామల నరసయ్య, చిలువేరు సాయి గౌడ్, సంపత్,కేసముద్రం విలేజ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్ల రవి, ఓ బి సి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్ల సంపత్, వీరేందర్,కొండేటి కళాధర్ తదితరులు పాల్గొన్నారు.

# మల్దకల్ మండలంలో పలు వివాహాలకు హాజరైన జడ్పీ చైర్ పర్సన్ సరితమ్మ



ప్రజా గొంతుక గద్వాల టౌన్.................

గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల పరిధిలోని పావనంపల్లి గ్రామంలో , పాల్వాయి గ్రామంలో పలు వివాహ వేడుకలలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ హాజరై నూతన దంపతులకు

**అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు.**

వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్వాల రాజశేఖరరెడ్డి, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, నాగేంద్ర యాదవ్,భాస్కర్ రెడ్డి,పెద్దపల్లి శివ,డి.ఆర్ ముని,రామకృష్ణ, కుమార్ రెడ్డి,రవి,ఉల్వ నరసింహులు,చంద్రన్న,సామి,శివయ్య,రవి తదితరులు పాల్గొన్నారు.

## ధ్వజస్థంభ మహోత్సవంలో పాల్గొన్న జడ్పీ చైర్ పర్సన్ సరితమ్మ



ప్రజా గొంతుక గద్వాల టౌన్..........

గద్వాల పట్టణంలోని నది అగ్రహారం లోని శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధ్వజస్తంభం మహోత్సవం, కళ్యాణ పూజ కార్యక్రమాలలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ హాజరై మొక్కులు తీర్చుకున్నారు, వీరిని దేవాలయ నిర్వాహక కమిటీ సభ్యులు స్వాగతం పలికి సన్మానించారు.

వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేంద్ర యాదవ్, శ్రీనివాస్ గౌడ్, కేకే,వెంకటన్న,పరుశ రాముడు, సమీ,తిరుపతన్న,బోయ వెంకటేష్,మలకంటి,జయన్న,దామోదర్ తదితరులు ఉన్నారు.

## వలిగొండ జడ్పిటిసి నిధులు 10 లక్షలు రూపాయలు మంజూరు.



జడ్పిటిసి వాకిటి. పద్మా అనంతరెడ్డి.

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి 16 వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండలంలోని వివిధ గ్రామాలకు వలిగొండ జడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి నిధుల నుండి మొత్తం పది లక్షల రూపాయలు ఆదివారం పనులకు శంకుస్థాపన చేశారు వెలువర్తి సిసి రోడ్డుకు రెండు లక్షల 50 వేల రూపాయలు ఆరూరు నుండి చంద్రయన్నగుట్ట రోడ్డుకు కల్వర్టు 3.50 .వేల రూపాయలు. వేములకొండ వాగు బ్రిడ్జి స్లాబుకు .4. లక్షల రూపాయలు పనులకు ఆదివారం శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో . సామ రామ్ పులి పలు పలు.రాములు.బుర్ర నరసింహ ముత్యాలు. వెలువర్తి ఎంపీటీసీ. యాదమ్మ యాదయ్య తదితరులు పాల్గొన్నారు

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పోయినంతమాత్రాన బి.ఎస్.పి కి . డోకా లేదు

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి 16 వలిగొండ. ప్రజా గొంతుక ప్రతినిధి



బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవికి పార్టీకి రాజీనామా చేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పోయినంతమాత్రాన పార్టీకి ఎలాంటి డోకా లేదని భువనగిరి నియోజకవర్గ అధ్యక్షులు గుండు కృష్ణ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. బిఎస్పి వ్యక్తుల పార్టీ కాదని. ఆయన అన్నారు. స్వార్థ రాజకీయాల కోసం జాతీయ పార్టీని.బలిపెట్టడం మంచిది కాదని ఆయన అన్నారు రాబోయే.రోజుల్లో బహుజన సమాజ్ పార్టీ మరింత పుంజుకోవడం. ఖాయమని అన్నారు.

## జిల్లా మహిళ మోర్చా కార్యదర్శిగా కాపు మహేశ్వరీ ఎన్నిక



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా బీజేపీ మహిళ మోర్చా కార్యదర్శిగా కాపు మహేశ్వరీ ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ జిల్లాలో నాకు అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి,కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు మారుతీ కిరణ్ బునేటి,జిల్లా కార్యవర్గంకు ప్రతేకంగా ధన్యవాదములు తెలిపారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో పార్టీలో బాధ్యతగా పనిచేయటం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.అదేవిధంగా వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో శక్తి వంచన లేకుండా బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపులకు కృషి చేస్తానని పేర్కొన్నారు.నా పైన ఉన్న నమ్మకంతో ఈ పదవి అప్పగించిన దానిని సద్వినియోగం చేసుకొని అహర్నిశలు పార్టీ మనుగడకు కృషి చేస్తానని అన్నారు.ముఖ్యంగా ఈ ఎన్నికకు నా వెన్నంటే ఉండి పనిచేసి నాకు సహకరించిన మండలంలోని ప్రతి బీజేపీ పార్టీ కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజోపాల్ రెడ్డికి ముదిరాజులు పాలాభిషేకం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముదిరాజ్ ల ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు స్తానిక మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ మున్సిపల్ ఛైర్మన్ వెన్ రెడ్డిరాజు రామాలయం చైర్మన్ బొబ్బిళ్ళ మురళి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు మొగుదాల రమేశ్,చింతల సాయిలు సమక్షంలో శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ ఛైర్మన్ బొబ్బిళ్ళ దనేష్,ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు అన్నమోని గోవిందరాజు,మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు గుండ్లశంకరయ్య బొబ్బిళ్ళశ్రీరాములు,బుట్టి యాదయ్య, ఎలమోనిశ్రీనివాస్, ఆగయ్య, అన్నమోని చంద్రయ్య, బొబ్బిళ్ళకాళేశ్వర్,రాజేందర్ కానుగు శేఖర్ కొరిమి శేఖర్, అన్నమోని వెంకటేశం,యాత ముత్యాలు, అన్నమోని రాజేశ్, బొబ్బిళ్ళ కుమార్,పల్చంరవి ,సొప్పరి శంకర్,దేవాలయ ప్రధాన అర్చకులు విజయకృష్ణ, చరణ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ సెంటర్ ప్రారంభం

ప్రజా గొంతుక న్యూస్/ పెద్దపల్లి






పెద్దపల్లి మండల పరిషత్ కార్యాలయంలో నూతనంగా తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ సెంటర్ ని ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు, కలెక్టర్ ముజమిల్ ఖాన్ .

ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లా కేంద్రంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది. ఈరోజుల్లో డిగ్రీలు, పీజీలు చేసిన ఉద్యోగాలు వచ్చే పరిస్థితి లేదు, మీ చదువు తగ్గట్టు స్కిల్స్ ఉంటేనే ఉద్యోగం వచ్చే అవకాశం ఉంది.

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ కావాలని అడగగానే మంత్రి శ్రీధర్ బాబు మంచి మనస్సుతో సెంటర్ ఏర్పాటుకు కృషి చేశారు అని అన్నారు.

గతంలో జాబ్ మేళాను ఏర్పాటు చేసి 1500 మంది పై చిలుకు నిరుద్యోగులు రిజిస్ట్రేషన్ చేసుకోవడంతో దాదాపు 300 పై చిలుకు విద్యార్థులకు ఉద్యోగలు రావడం జరిగిందని,

హైదరాబాద్, కరీంనగర్ పట్టణాలల్లో ఉద్యోగాలు రావాలంటే స్కిల్స్ ఉంటేనే ఉద్యోగలు వచ్చే పరిస్థితి ఉంది ప్రతి ఒక్కరు ఈ స్కిల్ సెంటర్ని ఉపయోగించుకొని మంచి మంచి కంపెనీలల్లో ఉద్యోగాలు సంపాదించుకోవాలని అన్నారు.

పెద్దపల్లి జిల్లా నిరుద్యోగ విద్యార్థుల కోసం ఈ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ద్వారా 6 అంశాలతో విద్యార్థులకు స్కిల్స్ నేర్చుకునే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని, రానున్న రోజుల్లో పూర్తి స్థాయిలో స్కిల్స్ నేర్పించే విధంగా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు..కష్టపడి చదువుకొని ఉద్యోగాలు సాధించాలని పెద్దపల్లి జిల్లాకి, రాష్ట్రానికి మీ తల్లితండ్రులకు మంచి పేరు తీసుకరావాలని అన్నారు..

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్ , మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్స్, టాస్క్ సభ్యులు ప్రభుత్వ అధికారులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎనిమిది వందల యాభై మంది విద్యార్థులకు రెండు లక్షల యాభై వేల రూ విలువ గల పరీక్షా సామాగ్రి అందజేసిన సమ్మి గౌడ్ ఫౌండేషన్






ప్రజా గొంతుక /కేసముద్రం/ మార్చి/ 16

కేసముద్రం,మార్చి 16,: కేసముద్రం స్టేషన్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు సమ్మి గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్,షార్నర్, ఎరేజర్ లతో కూడిన పరీక్ష సామాగ్రి కిట్ లను ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్ అందజేశారు.పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు బందెల రాజు అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా సమ్మి గౌడ్ ఫౌండేషన్ ప్రతినిధులు, శ్రేయోభిలాషుల చేతుల మీదుగా విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేశారు.ఈ సందర్భంగా సమ్మిగౌడ్ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ మంచిగా చదువుకున్న విద్యార్థులకు భవిష్యత్తులో ఉన్నత స్థానం లభిస్తుందని, దేవాలయం లాంటి పాఠశాలలో భగవంతుడి స్వరూపం లాంటి ఉపాధ్యాయుల పాఠాలను శ్రద్ధగా విని, కష్టం అనుకోకుండా ఇష్టపడి చదివి జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బందెల రాజు మాట్లాడుతూ సమాజంలో చదువుకున్న వారికి మాత్రమే మంచి గుర్తింపు లభిస్తుందని, విద్యార్థులు కూడా ఉన్నత స్థాయి చదువుతో మంచి గుర్తింపును సాధించి, తల్లిదండ్రులకు, పాఠశాలకు, ఉపాధ్యాయులకు పేరు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన సమ్మి గౌడ్ ఫౌండేషన్ గౌరవ సలహాదారులు సామల నర్సయ్య విద్యార్థులకు నాణ్యమైన పరీక్ష సామాగ్రిని అందజేయడం సంతోషకరమని, ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ కు ప్రభుత్వ పాఠశాలల పట్ల మక్కువ ఎక్కువ అన్నారు.అదేవిధంగా ఎన్ని లక్షలు సంపాదించిన సహాయం చేసే వారు లేని ఈ రోజుల్లో మండల కేంద్రంలో అనేకమంది నిరుపేదలకు ఎన్నో రకాలుగా సహాయం చేస్తూ,ప్రభుత్వ పాఠశాలల్లో కళాశాలలలో పరీక్ష సామాగ్రిని అందజేయడం గర్వించదగ్గ విషయమని ఏ పదవి లేనప్పుడే ఎన్నో విధాల ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్న అతడు రాజకీయాల్లోకి అరంగేట్రం చేసినా కూడా మేమంతా కలిసికట్టుగా మా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులు ముదిగిరి సదయ్య మాట్లాడుతూ సహాయం చేయాలని మంచి వ్యక్తిత్వం కలిగి నిరుపేదలు ఎదురు చూడకుండానే సహాయాన్ని వారి తలుపు తట్టి అందజేయడం గమనార్హం అని ఇలాంటి వ్యక్తి సమాజానికి అవసరమని,వీరి ఫౌండేషన్ ద్వారా అందే సేవలు చాలా గొప్పవని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే నా దేవుళ్ళు అనే ఒక లక్ష్యంతో ఏమీ ఆశించకుండా సమ్మి గౌడ్ సేవలు అందజేస్తున్న సమ్మయ్య గౌడ్ కి మా తరఫున అభినందనలు తెలియజేస్తున్నామని, కొంతమందికి ధనం ఉండి గుణం ఉండదు, కొంతమందికి గుణం ఉండి ధనం ఉండదు కానీ అవి రెండు కలిగియున్న సమ్మయ్య గౌడ్ ను చూసి అతడు మండల కేంద్రంలో అందిస్తున్న సేవలను గుర్తించి అందరము వారికి చేదోడు వాదాడుగా నిలబడాలని,సమాజం పట్ల ప్రత్యేక శ్రద్ధ కలిగిన చిలువేరు సమ్మయ్య గౌడ్ భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.స్వార్థం పెరిగిపోతున్న ప్రస్తుత కాలంలో ప్రజల అవసరాలను గుర్తించి తన వంతు సహాయంగా ముందుకు వస్తూ ఉన్నదాంట్లో సమాజంలోని నలుగురికి సహాయం చేస్తూ తలలో నాలుకలా,కుటుంబ సభ్యుడిగా సేవ చేస్తున్న చిలువేరు సమ్మయ్య గౌడ్ ను అభినందించారు. అదేవిధంగా 850 మందికి రెండు లక్షల 50వేల రూపాయల విలువ గల పరీక్షా సామాగ్రిని మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల కళాశాలల విద్యార్థులకు అందజేయడం సంతృప్తిగా ఉందని ఈ కార్యక్రమాలు చేయడానికి సహకరించిన ఎంఈఓకు, మండల నోడల్ ప్రధానోపాధ్యాయులకు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, పాఠశాలల బృందానికి, సమ్మి గౌడ్ ఫౌండేషన్ ద్వారా ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు చిలువేరు సమ్మయ్య గౌడ్.ఈ కార్యక్రమంలో సమ్మి గౌడ్ ఫౌండేషన్ సభ్యులు చిలువేరు సాయి గౌడ్, సంపత్, కాంగ్రెస్ కి సంబరం విలేజ్ గ్రామ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్ల రవి,వీరేందర్, కొండేటి కళాధర్, శీలం మహేష్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు జి. శ్రీనివాస్, నరసింహారెడ్డి, కృష్ణవేణి, మధు, యాదగిరి,మదన్ మోహన్,శ్రీను,సదయ్య, సురేష్, చందర్,లక్ష్మి, భద్ర సింగ్, శ్రీవిద్య,సత్య జుబేర్ అలీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తమ అంగన్వాడి టీచర్లకు ఉమెన్స్ డే సందర్భంగా అవార్డుల అందజేత

- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ చేతుల మీదుగా అవార్డుల స్వీకరణ
- హర్షం వ్యక్తం చేసిన సిపిడిఓ నాగమణి

ప్రజా గొంతుక :రంగా రెడ్డి జిల్లా బ్యూరో



ఉమెన్స్ డే దినోత్సవ శుభ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కొంగరకొలాన్ కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన జిల్లా స్థాయి అవార్డుల ప్రధానోత్సవంలో షాద్ నగర్ నియోజకవర్గ ఫరూక్ నగర్ మండలం పలు గ్రామాల నుండి ఉత్తమ అంగన్వాడీ టచర్లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అన్నారం గ్రామ సెక్టర్ అంగన్వాడి సూపర్వైజర్ సంధ్యారాణి , సాయిబాబా కాలనీ అంగన్వాడి టీచర్ పుంటికుర లక్ష్మీ ప్రసన్న , సహాయకురాలు లక్ష్మమ్మ గార్లకు జిల్లా స్థాయిలో ఎన్నికైన వారికి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ చేతుల మీదుగా సిడిపిఓ నాగమణి ఆధ్వర్యంలో అవార్డు ప్రధానోత్సవం అందజేయడం జరిగింది. దీనికిగాను సి పి డి ఓ అధికారిని శ్రీ నాగలక్ష్మి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాగమణి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డు స్వీకరించడం జరిగిందని తెలిపారు.

# జాతీయ మెగా లోక్ అదాలత్

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు



మధిర కోర్టులో జరిగిన జాతీయ మెగా లోకదాలత్ లో 1045 కేసులు పరిష్కారం . మధిర కోర్ట్ లో మధిర కోర్టు జూనియర్ సివిల్ జడ్జి టీ కార్తీక రెడ్డి అధ్యక్షతన రెండు లోకదాలత్ బెంచ్ లు ఏర్పాటు చేసి కేసులు పరిష్కరించారు .ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 81 క్రిమినల్ కేసులు పరిష్కారం కాగా 144100 జరిమానా విధించారు. 2 సివిల్ కేసులు రాజీ అయ్యాయి. అదేవిధంగా అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 129 క్రిమినల్ కేసులు పరిష్కారం కాగా 1,20,000 జరిమానా విధించారు.6సివిల్ కేసులు పరిష్కారం అయ్యాయి .అదేవిధంగా ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి శ్రీ ఎం అబ్రహం నేతృత్వంలో జరిగిన లోకదాలత్ బెంచ్ లో 527 కేసులు పరిష్కారం కాగా 55350 రూపాయలు జరిమానా విధించారు. ఈ సందర్భంగా జరిగిన న్యాయ సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జూనియర్ సివిల్ జడ్జి టీ కార్తీక రెడ్డి మాట్లాడుతూ యువత మద్యానికి మత్తుపదార్థాలకి బానిసలు కాకూడదని అదేవిధంగా మద్యం సేవించి వాహనాన్ని నడిపినట్లైతే తీవ్ర చర్యలుగా కోర్టు భావిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఏపీపీలు నాగలక్ష్మి ,భద్రయ్య ,న్యాయవాదులు పోలీసులు ,బ్యాంక్ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

# చెత్త పై పన్నును ఉపసంహరించుకోవాలి

## -సిపిఎం డిమాండ్.

ప్రజా గొంతుక గద్వాల టౌన్.............




పట్టణ సంస్కరణల లో భాగంగా మునిసిపాలిటీలో ప్రజలపై చెత్తపై పన్ను నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి డిమాండ్ చేశారు. ప్రజలపై భారాలను మోపుతున్న పన్నులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకవైపు నిత్యవసరాల వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని, మరోవైపు ప్రజలకు ఉపాధి లేక ఆదాయాలు తగ్గి కొనుగోలు శక్తి తగ్గుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రజల ఆదాయాలను పెంచవలసింది పోయి గోరుచుట్టుపై రోకలి పోటుల వారిపై అదనపు భారాలు మోపడం సరైనది కాదన్నారు.పట్టణం లో విపరీతంగా ఆక్రమణలు పెరిగాయని, దోమల బెడద వల్ల ప్రజలు ఆసుపత్రుల చుట్టూ తిరిగితూ తమ ఆదాయాన్ని కోల్పోతున్నారని, ఇప్పటికి అనేక వార్డ్ లలో రోడ్లు, మంచినీరు, వీధి దీపాల వంటి కనీస సౌకర్యాలు కల్పించకుండా ప్రజల ను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.మున్సిపాలిటీ ఆదాయాన్ని పెంచుకోవడానికి సేకరించిన చెత్తను సేంద్రీయ ఎరువుగా మార్చి ఆదాయంగా మార్చుకోవచ్చని,దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న ఆస్తి పన్నును వసూలు వంటి తదితర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఆదాయాన్ని పెంచుకోవాలని,అంతేకాని ప్రజలపై భారాలను మోపి వారిని ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు.పట్టణంలో అనేక మంది అక్రమార్కులు ప్రభుత్వ భూములను, 10 శాతం భూమిని దర్జాగా ఆక్రమించి బహుళ అంతస్తులు నిర్మించుకుంటున్నారని వారి వైపు కన్నెత్తి కూడా చూడని అధికార యంత్రాంగం పేద ప్రజలపై మాత్రం ఏదో ఒక రూపంలో సంస్కరణ ల పేరుతో దోపిడికి గురి చేస్తున్నదని తీవ్ర ఆరోపణలు చేశారు.ఇప్పటికే వివిధ రకాల పన్నుల ద్వారా ప్రజలపై భారాల మోపుతున్న అధికార యంత్రాంగం మళ్లీ చెత్త పన్ను విధించి, ప్రజల నుంచి 60 నుంచి 100 రూపాయలు వసూలు చేయడం సరైనది కాదన్నారు. అసమర్థత విధానాల వల్ల పరిశ్రమలు ఏర్పాటు చేయకపోవడం వల్ల ప్రజలు ఇప్పటికే వలసలు వెళు న్నారని, అటువంటి సమయంలో ఈ అదనపు పన్నులతో వారి ఆర్థిక స్థితి మరింత దిగజారే పరిస్థితి వస్తుందని అన్నారు. మున్సిపల్ కౌన్సిల్ వెంటనే చెత్త పై పన్ను రద్దు చేసే విదంగా తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు.చెత్త పై పన్నును ఉపసంహరించుకోకపోతే సిపిఎం ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలను కలుపుకొని విస్తృత స్థాయి ఉద్యమానికి కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు.అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ చైర్మన్ బివిస్ కేశవ్,మేనేజర్ ఎల్లారెడ్డి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ,నాయకులు వెంకటేష్,రంగన్న, రామకృష్ణ, కళ్యాణ్, వీరేష్, గోకరన్న, అశోక్, నరేష్, కృష్ణ, పరమేష్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# తూరుబాక ఇసుక ర్యాంపు వద్ద లారీ డ్రైవర్ల ఆందోళన

ఈ ర్యాంపు వద్ద రోజుకో సమస్య

తీవ్ర ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

పట్టించుకోని అధికారులు



**ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:**

దుమ్ముగూడెం మండల పరిధిలో తూరుబాక ఇసుక ర్యాంపు వద్ద రోజుకో సమస్య తలెత్తడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇసుక ర్యాంపు వద్దకు లోడింగ్ వచ్చిన లారీలు రహదారికి ఇరువైపులా నిలపడంతో వాహనాల రద్దీ పెరిగి, అనేక ప్రమాదాలు సంభవిస్తున్నాయి. తాజాగా శనివారం మధ్యాహ్నం ఇసుక లోడింగ్ కి వచ్చిన లారీ డ్రైవర్లు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించి ఆందోళన చేపట్టారు. గత రెండు రోజులుగా ఇసుక లారీలలో లోడింగ్ చేయకుండా, ర్యాంపు నిర్వాహకులు లారీలను ఆపివేశారని భద్రాచలం, లక్ష్మీనగరం ప్రధాన రహదారిపై బైఠాయించి లారీ డ్రైవర్లు ఆందోళన చేపట్టారు. దీంతో ప్రధాన రహదారిపై వాహనాలు భారీగా నిలిచిపోయాయి. సుమారు గంటపాటు వాహనాలు భారీగా నిలిచిపోవడంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రయాణికులు, లారీ డ్రైవర్లతో వాగ్వాదానికి దిగగా లారీ డ్రైవర్లు ధర్నాను విరమించారు. ఏది ఏమైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ఇసుక ర్యాంపు నిర్వాహకులతో చర్చించి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడకుండా ర్యాంపు నిర్వహించాలని, ఇసుక ర్యాంపు నిర్వాహకులను అధికారులు ఆదేశించాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదల

**ప్రజా గొంతుక న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి**

**సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదల అయింది. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్లో కేంద్ర ఎన్నికల సంఘం లోక్సభ ఎన్నికలతో పాటు ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ను భారత ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, ఒడిశా, సిక్కిం శాసనసభలకు ఎన్నికలు జరుగనున్నాయి. అదేవిధంగా దేశంలోని వివిధ స్థానాల్లో ఖాళీ అయిన అసెంబ్లీ స్థానాలకు సైతం షెడ్యూల్ విడుదల అయింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత అకాల మరణంతో తెలంగాణలో ఖాళీ అయిన కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక షెడ్యూల్ను ప్రకటించింది.7 దశల్లో లోక్సభ ఎన్నికలు 17వ లోక్సభ పదవీకాలం 16 జూన్ 2024తో ముగియనుంది. అంతకు ముందు కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలి. దేశంలో మొత్తం 543 లోక్సభ స్థానాలు ఉండగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ఏ పార్టీ లేదా కూటమికి మెజారిటీ 272 సీట్లు అవసరం. పోలింగ్ తేదీలు:మొదటి దశ ఏప్రిల్ 19మొత్తం 102 స్థానాలకు ఎన్నికలురెండవ దశ %--% 26 ఏప్రిల్ - మొత్తం స్థానాలు - 89మూడవ దశ %--% 7 మే - మొత్తం స్థానాలు - 94నాల్గవ దశ - 13 మే - మొత్తం స్థానాలు - 96 5వ దశ - 20 మే - మొత్తం స్థానాలు - 49ఆరవ దశ- 25 మే - మొత్తం స్థానాలు - 57.7 వ దశ. 1జూన్ మొత్తం 57 స్థానాలు.2024 ప్రపంచ**




**వ్యాప్తంగా ఎన్నికల సంవత్సరం అని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ అన్నారు. ప్రజాస్వామిక భారత దేశంలో ఎన్నికలకు తమ బృందం పూర్తిగా సిద్ధమైందన్నారు. పూర్తి నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని విశ్వాసం వ్యక్తం చేశారు. 17వ లోక్సభ పదవీకాలం జూన్ 16, 2024తో ముగుస్తుందని తెలిపారు. 2024 ఎన్నికలకు దేశంలో 97 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వారిలో పురుష ఓటర్ల సంఖ్య 49.7 కోట్ల మంది కాగా, మహిళా ఓటర్ల సంఖ్య 47.1 కోట్లకు పైగా ఉంది**

## ఘనంగా వీడ్కోలు సమావేశం



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని టిఎస్అర్ఎస్ అండ్ జేసి(జి) యందు తొమ్మిదవ తరగతి విద్యార్థినిలు, పదవ తరగతి విద్యార్థినిలు అందరుకలిసి ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు.సమావేశాన్ని ఉద్దేశించి పిన్సిపాల్ కే.సరోజమ్మ విద్యార్థినిలకు తగుసూచనలు ఇస్తూ ఉన్నత ఫలితాలను పొందాలని అదే విధంగా వారు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదిస్తూ ప్రసంగించడం జరిగినది పదవ తరగతి విద్యార్థినిలు తమ యొక్క అనుభవాలను వ్యక్తం చేస్తు తాము గడిపిన మధుర క్షణాలు గుర్తు చేసుకుంటూ తమందరు ఉత్తమఫలితాలను ఇస్తామంటూ ముక్త కంఠంతో సెప్పటం జరిగింది. ఈ సమావేశానికి అందరు ఉపాధ్యాయులు ఉపా ద్యాయేతర సిబ్బంది పాల్గొనటం జరిగినది.

## అక్రమ అరెస్టును ఖండిస్తూ నిరసన




ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

మాజీ ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు కుమార్తె ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టును ఖండిస్తూ నిరసనగా నియోజకవర్గ కేంద్రం మధిర పట్టణంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ మరియు నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు ఆధ్వర్యంలో ర్యాలీగా నడిచి నిరసన వ్యక్తం చేశారు.

బి ఆర్ ఎస్ పార్టీపై కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వం దురుద్దేశంతోనే ఈ డి ద్వారా ఇలాంటి అక్రమ అరెస్ట్ పాల్పడుతుంది అంటూ రాజకీయంగా ఎదుర్కోలేక ఇలాంటి దాడులకు కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తుంది అని అబద్దాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీ కుమ్మక్కై ఇలాంటి అక్రమ కేసులు అరెస్టులు పాల్పడుతుంది అని ఆరోపించారు. ఇలాంటి చర్యలను ధైర్యంగా ఎదుర్కొంటాం ఉద్యమ పార్టీ కెసిఆర్ నాయకత్వంలో ముందుకు సాగుదాం అని నినాదాలు చేశారు.

ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు పల్లపోతుల వెంకటేశ్వరరావు మండల పార్టీ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు సెక్రటరీలు అరిగే శ్రీనివాసరావు బొగ్గుల భాస్కర్ రెడ్డి సొసైటీ చైర్మన్ బిక్కి ప్రసాద్ సీనియర్ నాయకులు బొగ్గుల వీరారెడ్డి మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు మొదలగువారు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

## నూతన గ్రామపంచాయతి భవన ప్రారంభోత్సవం




ప్రజా గొంతుక న్యూస్/ఎలిగేడు

జిల్లా కలెక్టర్ పెద్దపల్లి ఆదేశముల ప్రకారం ఎలిగేడు మండలంలోని ఎలిగేడు గ్రామపంచాయతీ, జూలపల్లి మండలంలోని వెంకటరావుపల్లి గ్రామపంచాయతీ , పెద్దపెల్లి మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామపంచాయతీ పరిధిలో పౌర పఠన మందిరములను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జల్ద అరుణశ్రీ ప్రారంభించినారు.

ఈ ప్రారంభోత్సవంలో మండల పరిషత్ అధ్యక్షులు, జడ్పిటిసి లు, ఎంపిటిసి లు లు, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రటరీ, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, పంచాయతీ కార్యదర్శులు, విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయంలో భక్తుల పూజలు



ప్రజా గొంతుక గద్వాల టౌన్............

ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఉదయం దేవాలయంలో అభిషేకాలు, పూజలు, అలంకార సేవ, మహా మంగళహారతి నిర్వహించారు. దేవాలయానికి వచ్చిన భక్తులకు దేవాలయం తరఫున అన్నదాన సత్రంలో పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,ఈ ఓ సత్య చంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రమేష్ చారి, రవి, చంద్రశేఖర రావు, గోవర్ధన్ గౌడ్, రవీందర్ గౌడ్, శ్రీనివాసులు, దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## మదర్ థెరిస్సా సేవాసదనమునందు అన్న వితరణ







ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

మధిర పట్టణ వాస్తవ్యులు కీర్తిశేషులు పోతినేని శ్రీనాథ్- ఊర్మిళ దంపతుల మనవరాలు, తేళ్ళ అశోక్ - సరిత దంపతుల ఏకైక కుమార్తె చిరంజీవి మయూఖ మరియు పోతినేని రాజేంద్ర- శిరీష దంపతులకు ప్రథమ కుమార్తె చిరంజీవి శ్రేష్ట లకు నూతన ఓణీల వస్త్రాలంకరణ శుభ సందర్భంగా వారి నాయనమ్మ అమ్మమ్మ అయినా పోతినేని ఊర్మిళ మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము నందు అన్న వితరణ చేసినారు.చిరంజీవి పోతినేని మయూఖ, చిరంజీవి తేళ్ళ శ్రేష్ట మీకు నూతన ఓనీల వస్త్రములు ధరింప చేస్తున్న సందర్భంగా నీకు శుభాశీస్సులు, శుభాకాంక్షలు. మయూఖ, శ్రేష్ట మీ ఇద్దరికీ పెద్దల దీవెనలతో పాటు శ్రేయోభిలాషుల దీవెనలు, మీకు మంచి ఆరోగ్యము, మంచి జ్ఞానము ఇవ్వాలని దేవుని దీవెనలు ఎల్లవేళలా మీకు తోడుగా ఉండాలని, మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగ పిల్లల తరపున దేవుని ప్రార్థిస్తున్నాము.

పోతినేని ఊర్మిళా మదర్ థెరిస్సా సేవా సదనము మానసిక దివ్యాంగ పిల్లలకు అన్న వితరణ చేయాలని మీ అభిలాషకు హృదయపూర్వక ధన్యవాదములు కృతజ్ఞతలు.

మదర్ థెరిస్సా సేవాసదనముమానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము, మధిర. 8328226423.

## అగ్రవర్ణ పెత్తందారులపై వెంటనే 307 కేసు నమోదు చేయాలి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ ఇరుగు పుల్లారావు




ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం కామంచి కల్ గ్రామంలో మాదిగల పై మారణాయుధాలతో దాడి చేసిన అగ్రవర్ణ పెత్తందారుల పై 307 నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలి.బాధితులను పరామర్శించిన ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ. ఖమ్మం రూరల్ మండలం కామంచికల్లు గ్రామంలో నిన్న మధ్యాహ్నం ఒక కర్మ దగ్గర మాదిగ యువకులు భోజనానికి వెళ్ళగా ఈ మాదిగలు మాతోనే మా పక్కన సీట్లలో కూర్చొని అన్నం తింటారా అని వివక్షతను చూపుతూ.

అక్కడే ఉన్నటువంటి అగ్రవర్ణ కమ్మలు, బీసీలు

దాదాపుగా 20 మంది ఒక్కసారే మూకుమ్మడిగా వెనుక నుంచి మాదిగ యువకుల మీద విచక్షణారహితంగా రాడ్లతో, కర్రలతో దాడి చేయగా అక్కడికక్కడే వాళ్ల తలలు పగిలి రక్తస్రావంతో కొట్టుమిట్టాడుతున్న సమయంలో ఆ ప్రదేశం నుంచి దాడి చేసిన వారు పారిపోగా కొంతమంది మాదిగలు వెంటనే వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీస్ వారు అక్కడికి చేరుకుని తూతూ మంత్రంగా కేసును బలహీనపరిచే విధంగా కేసును నమోదు చేయడం జరిగింది. తక్షణమే 20 మంది అగ్రవర్ణాల మీద 307 తోపాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి

తక్షణమే అరెస్టు చేయాలని ఎం ఎస్ పి , ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా కమిటీలు డిమాండ్ చేశాయి.

తీవ్రంగా గాయపడ్డ మాదిగలకు మెరుగైన వైద్యం ఖమ్మం ఎన్ ఎస్ టి రోడ్ లో ఉన్న ఆర్క మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో చికిత్స అందించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి చింతరాల నాగభూషణం మాదిగ, మరియు ఎం ఎస్ పి, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొని పరామర్శించడం జరిగింది.

## పార్లమెంటు ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులదే కీలక పాత్ర

-జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. ఎం. సంతోష్



ప్రజా గొంతుక గద్వాల టౌన్.............

పార్లమెంటు ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులదే కీలక పాత్ర అని జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి బి. యం. సంతోష్ అన్నారు.

పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన సందర్భంగా ఎన్నికల నిర్వహణకై నియమించిన నోడల్ అధికారులతో శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో సంబంధిత ఎన్నికల నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, జిల్లాలో నోడల్ అధికారులందరూ వారికి కేటాయించిన ఎన్నికల విధులను పూర్తి అవగాహన కలిగి ఉండి ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పార్లమెంటు ఎన్నికలు విజయవంతంగా నిర్వహించాలన్నారు. పోలింగ్ బూత్ ల వద్ద అవసరమైన రాంపులను, ఇతర సదుపాయాలను కల్పించేందుకు ఇంజనీరింగ్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. మొదటి రాండమైజేషన్ తర్వాత పిఓ, ఏపీఓలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఎన్నికల సామాగ్రికి సంబంధించి ఎప్పటి కప్పుడు రాష్ట్రస్థాయి నోడల్ అధికారులతో సంప్రదింపులు చేస్తూ ఎన్నికల సామాగ్రిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఎన్నికల మెటీరియల్ మేనేజ్మెంట్ నోడల్ అధికారికి ఆదేశించారు. బ్యాలెట్ పేపర్ల ముద్రణ, పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాలపై సంబంధిత నోడల్ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల సందర్భంగా వచ్చే ఫిర్యాదులను వెంట వెంటనే పరిష్కరించడం , సి- విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదులకు తక్షణమే స్పందించి పరిష్కరించాలని సంబంధిత అధికారికి ఆదేశించారు.

ఈ సమావేశంలో ఎన్నికల నిర్వహణ నోడల్ అధికారులు, ఎలక్షన్ సూపరింటెండెంట్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సైనిక్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో అగ్నిపత్ రాత పరీక్షకు ఉచిత శిక్షణ



సైనిక్ డిఫెన్స్ అకాడమీ నిర్వాకుడు నక్క నరేందర్ పిలుపు.

ప్రజా గొంతుక :రంగా రెడ్డి జిల్లా బ్యూరో

దేశానికి సేవ చేయాలని భావిస్తున్నా యువతకు గొప్ప సువర్ణ అవకాశం కల్పించనున్న సైనిక్ డిఫెన్స్ అకాడమీ నిర్వాహకుడు నక్క నరేందర్. అగ్నిపథ్ రాత పరీక్షలకు యువతకు ఉచిత శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. సీనియర్ నైపుణ్యం గల అధ్యాపకులతో ఉచిత శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్నామని, దాదాపు 50 మందికి ఉచితంగా రాత పరీక్షకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పదవ తరగతి పూర్తయిన విద్యార్థులు ఇంటర్ విద్యార్థులు అర్హులైన వారు ఈనెల 16 నుండి 20 తారీకు వరకు ఉదయం వేళలో 7 నుండి 12:3 0 వరకు ఈ నెంబర్లను 7569339339,9912470464 సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఆసక్తి గల యువకులు పదవ తరగతి మెమో, ఆధార్ కార్డు జిరాక్స్లను వెంట తీసుకొని రావాలని కోరారు. నిరుపేద యువకులు ఉచిత శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సైనిక్ డిఫెన్స్ అకాడమీ నిర్వాహకుడు నక్క నరేందర్ పిలుపునిచ్చారు.

## బిజెపిలో చేరితే కేసులు ఉండవు - ఈడీ, పోలీసులతో బిజెపి ప్రభుత్వం బెదిరిస్తుంది

కనీసం రాజ్యాంగ విలువలను పాటించడం లేదు

ఇబ్బందులకు గురి చేయొద్దని సుప్రీంకోర్టు చెప్పిన బిజెపి పట్టించుకోలే

ఈడి సోదాల పేరుతో భయభ్రాంతులకు గురి చేశారు

ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం - మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



ప్రజా గొంతుక :షాద్ నగర్

షాద్ నగర్: కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తమకు సహకరించని పార్టీలను, నాయకులను టార్గెట్ గా చేసి ఈడీ, పోలీసుల పేరుతో బెదిరింపులకు పాల్పడడం దురదృష్టకరమని, అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఫైర్ అయ్యారు. ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టు ను నిరసిస్తూ శనివారం షాద్ నగర్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు నిరసనలు తెలిపిన సందర్భంగా మాట్లాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి కనీస విలువలు ఇవ్వకుండా , అధికారం ఉందనే అహంకారంతో బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఈడి, పోలీసుల తనిఖీల పేరుతో తమకు అనుకూలంగా లేని వారిని వేధింపులకు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. లిక్కర్ స్కాం పేరుతో ఎమ్మెల్సీ కవితను ఉద్దేశపూర్వకంగా వేధిస్తున్నారని, కనీసం సుప్రీంకోర్టు సూచనలు కూడా పాటించడం లేదని వాపోయారు. ఎంతోమంది ప్రముఖ వ్యక్తులను ఈడీ పేరుతో వేధించడం, అనంతరం బిజెపిలో కలుస్తామనంగానే విచారణ నిలిపివేయడం వంటి కార్యక్రమాలకు బిజెపి ప్రభుత్వం శ్రీకారం చుట్టడం దేనికి నిదర్శనం అని ప్రశ్నించారు. తప్పు చేసిన వాళ్లకు న్యాయపరమైన శిక్షలు ఉంటాయని విషయాన్ని విస్మరించి, తమ సొంత నిర్ణయాలతో అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఈడీ పేరుతో ఎమ్మెల్సీ కవితను వేధింపులకు గురిచేయడం ఎంతవరకు కరెక్ట్ అనే విషయాన్ని ఆ ప్రభుత్వమే గ్రహించాలని అన్నారు. ఎమ్మెల్సీ కవితకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు కొనసాగుతాయని, నిజానిజాలు అందరికి తెలుసని ఈ సందర్భంగా అన్నారు. వీడి వేధింపుల సంస్కృతి ని బిజెపి ప్రభుత్వం ప్రోత్సహించరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, శ్రేణులు, ఆయా మండలాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అమర జీవి కామ్రేడ్ కే.ఎల్ స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించాలి



ప్రజా గొంతుక న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు ఉమ్మడి ఖమ్మం జిల్లా మార్క్సిస్టు ఉద్యమ నిర్మాతల్లో ఒకరు అమరజీవి కామ్రేడ్ కే . ఎల్. నరసింహారావు 13వ వర్ధంతి సభ సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన కామ్రేడ్ చంద్రరావు భవన్ నందు జరిగింది. కామ్రేడ్ కే .ఎల్. చిత్రపటానికి పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో జమీందారులకు జాగీర్దారుల దోపిడీకి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి ప్రజా ఉద్యమాలు నిర్మించిన నేత కామ్రేడ్ కే.ఎల్. అని అన్నారు. మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచి నీడారంబరంగా జీవించారని అన్నారు. ప్రధానంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మార్క్సిస్టు పార్టీ నిర్మాణంలో కీలకపాత్ర పోషించాలని అన్నారు. రైతాంగ సమస్యలపై ,పేద ప్రజల సమస్యలపై నిరంతర పోరాటం నిర్వహించిన పోరాటయోధుడు కామ్రేడ్

కె. ఎల్. అన్నారు. కామ్రేడ్ కే.ఎల్.నరసింహారావు స్ఫూర్తితో రానున్న కాలంలో ప్రజా ఉద్యమాలు నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు ఏజే రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బీ నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, వై వెంకట రామారావు, పి. సంతోష్ కుమార్ పట్టణ కమిటీ సభ్యులు ఎన్ .నాగరాజు, మురళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దవంగర మండల బీజేపీ అధ్యక్షుడి గా ఉడుత శ్యామ్

పెద్దవంగర మార్చ్ 16(ప్రజా గొంతుక )



పెద్దవంగర మండల బీజేపీ అధ్యక్షుడిగా ఉడత శ్యామ్ ను మానుకోట జిల్లా బిజెపి అధ్యక్షుడు యలమంచిలి వెంకటేశ్వరరావునియమించారు.ఉడుత శ్యామ్ గతంలో పెద్దవంగర మండల ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు.ఈ సందర్భంగా శ్యామ్ మాట్లాడుతూ తనపై విశ్వాసంతో,నమ్మకంతో పెద్దవంగర మండల అధ్యక్షుడిగా నియమించిన జిల్లా అధ్యక్షులు వైవీ రావు కి,మరియు నా నియామకానికి సహకరించిన పాలకుర్తి నియోజవర్గ నాయకులు లేగ రామ్మోహన్ రెడ్డి కి,జిల్లా ప్రధానకార్యదర్శులు ధర్మారపు వెంకన్న కి,తొర్రూర్ మున్సిపాలిటీ కౌన్సిలర్,జిల్లా కార్యదర్శి కొలుపుల శంకర్ కి,

పాలకుర్తి నియోజకవర్గ నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి కన్వీనర్ పూసాల శ్రీమాన్ కి,కో - కన్వీనర్ సుంకరనేని కోటి కి,పెద్దవంగర మండల,గ్రామ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేసారు.తనపై నమ్మకంతో అప్పజెప్పిన భాద్యతను వమ్ముచేయకుండా పార్టీ అభివృద్ధి కొరకు కృషి చెస్తాని,మూడో సారి మోడి అధికారంలోకి రావడం కోసం సైనికుడి వలె పని చేస్తాను అని,స్థానిక ఎన్నికల్లో మెరుగైన అభివృద్ధి ని సాధించి,ప్రతి గ్రామంలో పార్టీ నీ బలోపేతం చేయడానికి సమన్వయం తో ముందుకు వెళ్తామని అన్నాడు.

## రోడ్డు పై మురుగు ప్రయాణం ఎలా

పరిగి - షాద్ నగర్ ప్రధాన రహదారిపై పారుతున్న మురుగు

ఇబ్బందులకు గురవుతున్న ద్విచక్ర వాహన దారులు



ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గ, పరిగి పురపాలక పరిధిలోని తిరుమల వెంచర్ కాలనీలో నుండి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్ లీకేజీ కారణంగా పరిగి- షాద్ నగర్ ప్రధాన రహదారిపైకి గత వారం రోజులుగా మురుగు నీరు వస్తుండడంతో అటుగా వెళ్తున్న సమయంలో పెద్ద వాహనాలు రావడంతో గుంతలలో నిలిచిన మురుగు నీరు ద్విచక్ర వహన దారులపై పడి ఇబ్బందులకు గురవుతుంటే,మరో వైపు కొడంగల్ చౌరస్తా నుండి సయ్యద్ మల్కా పూర్ వరకు గల రహదారి పూర్తిగా గుంతలమయంగా మారి కళ్ళల్లోకి దుమ్ము రావడంతో వాహన చోదకులు ఇబ్బందులకు గురవుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని పలువులు వాహన దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా ఈ సమస్యపై పై అధికారులు స్పందించి త్వరగా తీర్చిదిద్దాలని వాహనదారులు కోరారు.

### వెలిమల శ్రీ లక్ష్మి అనంత పద్మనాభ స్వామి

# బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న నీలం మధు ముదిరాజ్

ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ మార్చ్ 16

తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని వెలిమెల గ్రామంలో నిర్వహించిన శ్రీ లక్ష్మీ అనంత పద్మ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సంధర్బంగా నిర్వాహకులు ఘన స్వాగతం పలికి సత్కరించారు.

ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ అనంత పద్మనాభ స్వామి ఆశీస్సులతో ఈ ప్రాంత ప్రజలందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పట్లోళ్ల రవీందర్ రెడ్డి, ఒగ్గు కొమరయ్య, అమరేందర్ రెడ్డి, అమృత రెడ్డి,బాలకృష్ణ,కృష్ణ,రాజు,గోపాల్, సత్తి,శ్రీనివాస్,వెంకటేశ్,మహిపాల్,ఉత్సవ నిర్వాహకులు, గ్రామ పెద్దలు, ప్రజలు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



### ఉప రాష్ట్రపతి స్వాగతం పలికిన మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్ చేరుకున్న భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ మరియు డాక్టర్ సుదేష్ ధన్కర్ కు శంషాబాద్ విమానాశ్రయములో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళి సై సౌందరరాజన్,తెలంగాణ ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు.

## మ్మోడి ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీ పై కక్షపూరితంగా వ్యవరిస్తుంది

### మాజీ మంత్రి కోప్పుల ఈశ్వర్ మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

ప్రజా గొంతుక/గోదావరిఖని ప్రతినిధి

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తెలంగాణ రాష్టంలో బిఆర్ఎస్ పార్టీ ని లేకుండా చేయాలని కక్షపూరితంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆరోపించారు.బీ ఆర్ ఎస్ పార్టీ పిలుపు లో భాగంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టుకు నిరసనగా పెద్దపల్లి జిల్లా గోదావరిఖని గాంధీ చౌరస్తాలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. నల్ల జెండాలతో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పెద్దఎత్తున నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా కల్వకుంట్ల కవితను అరెస్టు చేయాలని తీవ్రంగా ఖండిస్తున్నామని కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు.బిజెపి ప్రభుత్వం కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ప్రశ్నించే వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈశ్వర్ అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ది పొందేందుకు బిజెపి ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడుతుందని అరెస్టు చేసిన కవితను బే షరతుగా విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమం లో కార్పోరేటర్లు పెంట రాజేష్ కల్వచర్ల కృష్ణ వేణీ జనగామ కవిత సరోజినీ కన్నూరి సతీశ్ కుమార్ నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు బోడ్డు రవీందర్ బోడ్డుపల్లి శ్రీనివాస్ నూతి తిరుపతి జహిద్ పాషా చల్లగురుగుల మెగిళి పిల్లి రమేష్ మేతుకు దేవరాజ్ చల్లా రవీందర్ రెడ్డి ఆడప శ్రీనివాస్ అచ్చే వేణు ?అందె సదానందం మాదాసు రామమూర్తి



తోకల రమేష్ జడ్సన్ బుర్ర శంకర్ గౌడ్ జక్కుల తిరుపతి నిజామ్మోద్దీన్ మహంకాళీ అంజయ్య అల్లం అయులయ్య బాలరాజు ప్రభంజన్ రెడ్డి శరత్ చింటూ ప్రశాంత్ పవన్ సారయ్య చిట్టవేని వేణు ముద్దసాని సంధ్యా రెడ్డి గుర్రం పద్మ కొడి రామకృష్ణ బొల్లం రాయలింగు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్గం పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీలు



### రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్

ప్రజా గొంతుక/గోదావరిఖని ప్రతినిధి

అంతర్గం, రామగుండం పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్ ఆకస్మిక తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డులను,సిసి కెమెరాల పనితీరు ను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, నిర్వహిస్తున్న పని తీరు పై,పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే అంశాలను అడిగి తెలుసుకున్నారు.నేరాల నియంత్రణ కు తీసుకొంటున్న చర్యలపై చర్చించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా అధికారులు విధులు నిర్వహించాలని బ్లూకోట్స్ టీమ్లు 24 గంటలపాటు పని చేస్తాయన్నారు.పెట్రోలింగ్ ముమ్మరం నిర్వహించాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి రమేష్, సీఐ అజయ్ బాబు,ఎస్ఐ లు వెంకట్,సతీష్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# పది పరీక్షలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం

### ఎంఈఓ ఎం ప్రభాకర్.

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

ఈనెల 18 నుంచి జరగబోయే పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి ఎం ప్రభాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. ఈనెల 18 నుంచి వచ్చే ఏప్రిల్ 1వ తేదీ వరకు మండలంలో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలో మొత్తం 959 మంది రెగ్యులర్, ప్రైవేటు విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని, ఇందుకోసం 05 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 1టివిఎం స్కూల్లో (200 మంది, )2.జిహెచ్ఎస్ సిపిఎస్ (190 మంది) 3జడ్పీ జిహెచ్ఎస్ (160 మంది )4.జెడ్ పి ఎస్ ఎస్ హరిజనవాడ (143 పంది) 5జిహెచ్ఎస్ సిరిపురం (266 మంది) విద్యార్థినీ విద్యార్థులు హాజరవుతున్నట్లు తెలిపారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు ఉంటారని తెలిపారు. అలాగే క్షేత్రస్థాయి పర్యవేక్షణకు ఫ్లయింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అధికారులు పరీక్షా సమయాల్లో సంబంధిత పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించనున్నట్లు తెలిపారు. పరీక్షా సమయంలో పరీక్షా కేంద్రాలు, మండల ప్రధాన కార్యాలయ సమీపంలోని జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద



తాగునీటి వసతితో పాటు 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. పోలీసు బందోబస్తుతో పరీక్షలు పూర్తయ్యాక ప్రశ్నాపత్రాలను తరలించనున్నట్లు తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన మందులతో వైద్య సదుపాయాలు ఉంచనున్నట్లు అలాగే అన్ని పరీక్షా కేంద్రాలకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.

## చౌటుప్పల్ లో శ్రీరామనవమి పండుగ ఏర్పాట్లు



శ్రీరామనవమి పండుగ సందర్భంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసేందుకు స్థలాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డిరాజు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, బోడిగె బాలకృష్ణ , గుజ్జుల సురేందర్ రెడ్డి,ట్రినిటీ స్కూల్ డైరెక్టర్ కృష్ణారావు,కాసులవెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవితను అక్రమ అరెస్టులను ఖండిస్తూ పరిగిలో ధర్నా

కనీసం రాజ్యాంగ విలువలను పాటించడం లేదు

ఇబ్బందులకు గురి చేయొద్దని సుప్రీంకోర్టు చెప్పిన బిజెపి పట్టించుకోలే

ఈడి సోదాల పేరుతో భయభ్రాంతులకు గురి చేశారు

ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం

మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గ పరిగి పట్టణ కేంద్రంలో, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నీ అక్రమ అరెస్టులను ఖండిస్తూ పరిగిలో ధర్నా నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బిజెపి ప్రభుత్వం తమకు సహకరించని పార్టీలను, నాయకులను టార్గెట్ గా చేసి ఈడీ, పోలీసుల పేరుతో బెదిరింపులకు పాల్పడడం దురదృష్టకరమని, అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఫైర్ అయ్యారు. ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టు ను నిరసిస్తూ శనివారం పరిగి చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు నిరసనలు తెలిపిన సందర్భంగా మాట్లాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి కనీస విలువలు ఇవ్వకుండా , అధికారం ఉందనే అహంకారంతో బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఈడి, పోలీసుల తనిఖీల పేరుతో తమకు అనుకూలంగా లేని వారిని వేధింపులకు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. లిక్కర్ స్కాం పేరుతో ఎమ్మెల్సీ కవితను ఉద్దేశపూర్వకంగా వేధిస్తున్నారని, కనీసం సుప్రీంకోర్టు సూచనలు కూడా పాటించడం లేదని వాపోయారు. ఎంతోమంది ప్రముఖ వ్యక్తులను ఈడీ పేరుతో వేధించడం, అనంతరం బిజెపిలో కలుస్తామనంగానే విచారణ



నిలిపివేయడం వంటి కార్యక్రమాలకు బిజెపి ప్రభుత్వం శ్రీకారం చుట్టడం దేనికి నిదర్శనం అని ప్రశ్నించారు. తప్పు చేసిన వాళ్లకు న్యాయపరమైన శిక్షలు ఉంటాయని విషయాన్ని విస్మరించి, తమ సొంత నిర్ణయాలతో అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఈడీ పేరుతో ఎమ్మెల్సీ కవితను వేధింపులకు గురిచేయడం ఎంతవరకు కరెక్ట్ అనే విషయాన్ని ఆ ప్రభుత్వమే గ్రహించాలని అన్నారు. ఎమ్మెల్సీ కవితకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు కొనసాగుతాయని, నిజానిజాలు అందరికి తెలుసని ఈ సందర్భంగా అన్నారు. వీడి వేధింపుల సంస్కృతి ని బిజెపి ప్రభుత్వం ప్రోత్సహించరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, శ్రేణులు, ఆయా మండలాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాల బాలికల హాస్టల్లలో సమస్యలను పరిష్కరించాలి

ప్రజా గోంతుక న్యూస్ ప్రతినిధి



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కామారెడ్డి నగర శాఖ ఆధ్వర్యంలో నేడు కలెక్టర్ ఆఫీసులో ఈవో గారికి మర్యాదపూర్వకంగా కలిసి కామారెడ్డి జిల్లాలో గల బాల బాలికల హాస్టల్ లో వెలు పడుతున్నటువంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా హాస్టల్ కన్వీనర్ ఖలీల్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా లోని గల బాల బాలికల హాస్టల్ లో విద్యార్థులకు సరైన వసతి లేక ఇరుకు గదులలో సరైన వాష్రూమ్స్ లేక అలాగే విద్యార్థులు తింటున్నటువంటి రోజువారి భోజనంలో సరైన నాణ్యత లేక విద్యార్థులు ఎంతో ఇబ్బందుల పాలవుతున్నారు అలాగే ఇవన్నీ చూసి చూడనట్టు వదిలేస్తున్న వార్డెన్ సరైన సమయపాలన కూడా వహించట్లేరు కావున ఈ సమస్యలపై వెంటనే చర్చలు జరిపి వీలైనంత త్వరగా ఇటికి సమస్యలను పరిష్కరించగలరని కోరుతున్నాం ఇది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రోహిత్ రాజు సంతోష్ అజయ్ పాల్గొన్నారు

# మోడీ మతోన్మాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం.

– పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు
గోకినే పల్లి లలిత పిలుపు.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ ఇరుగు పుల్లారావు

ప్రధాని మోడీ మతోన్మాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం అనీ

పి ఓ డబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు గోకినే పల్లి లలిత పిలుపు నిచ్చారు. వైరాలో విక్రం భవనంలో ప్రగతిశీల మహిళా సంఘం వైరా డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సభ డివిజన్ అధ్యక్షురాలు మోదుగులాలమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సభలో ముఖ్య భక్తుగా హాజరైన గోకినేపల్లి లలిత ప్రసంగిస్తూ,




మార్చి 8 అంతర్జాతీయ మహిళా పోరాట దినమని,నేడు దోపిడీ వర్గాలకు వ్యతిరేకంగా మహిళాలోకం ఉప్పెనలా కదిలి ఉద్యమించిన రోజనీ , బానిస బతుకులు, వెట్టిచాకిరి ఇంకెన్నాళ్ళని ప్రశ్నల కొడవళ్ళెత్తిన రోజనీ అమెరికా న్యూయార్కోని పరిశ్రమల్లో పనిచేసే మహిళా కార్మికులు పోరాడి హక్కులు సాధించుకున్న రోజనీ . కదన రంగాన దూకి లాఠీలకు, తూటాలకు ఎదురొడ్డి ధీరత్వంతో విజయ పతాకం ఎగరేసిన రోజు అనీ ఆమె పిలుపునిచ్చారు. పౌర హక్కుల సంఘం (సిఎల్సి ) జిల్లా సహాయ కార్యదర్శి డి శిరీష మాట్లాడుతూ,ప్రపంచ మహిళా లోకానికి "మార్చి 8" ఉద్యమాల కరదీపిక అయిందనీ,పోరాట స్ఫూర్తిగా నిలిచిందనీ ఆమె అన్నారు .

సమాజంలో సగభాగమైన మహిళల హక్కుల కోసం, సమానత్వ సాధన కోసం, లింగ వివక్షకు వ్యతిరేకంగా పోరాడాల్సిన కర్తవ్యాన్ని కొనసాగించాలని గుర్తు చేసే రోజు మార్చి 8 అనీ ఆమె అన్నారు.

మనువాదాన్ని, మతోన్మాదాన్ని మరింతగా బలోపేతం చేస్తున్న మోడీ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించాలన్నారు . ప్రజలలో వున్న విశ్వాసాలను, వెనుకబాటు తనాన్ని అసరాగా, అవకాశంగా చేసుకుని మత విద్వేషాలను రెచ్చగొడుతున్నాడన్నా రు . "అయోధ్య రామ మందిరం" అంటూ రాముడిని రాజకీయ రొంపిలోకి దింపి లబ్దిపొందజూస్తున్నాడు మోడీ అనీ ఆమె అన్నారు .

ప్రధాన మంత్రి మోడీ గత సంవత్సరం ఆగస్టు, 16న "ఎర్రకోటపై జండా ఎగరవేస్తూ", "నారీశక్తి", "నారీ గౌరవం" అని చెప్పిన మరుక్షణమే గుజరాత్ మారణహోమం బాధితురాలైన బిల్కిస్ బానో అత్యాచార నిందితులను చట్టాన్నీ, మానవతా విలువలనూ గాలి కొదిలేసి, ఉల్లంఘించి జీవిత ఖైదు పడ్డ వారిని విడుదల చేశారన్నారు . వచ్చి బాలింత అయిన ఆమె చెల్లినీ వదలలేదన్నారు . ఆమె కుటుంబంలోని 11 మందిని హత్య చేశారు మతోన్మాదులు అనీ ఆమె అన్నారు . ఆమె చెల్లెలి కూతురు మూడు నెలల పసిగుడ్డును గిరాటేసి ప్రాణం తీశాయి అల్లరి మూకలనీ ఆమె అన్నారు . గర్భిణీతో ఉన్నానని వేడుకున్నా వదలకుండా కసాయి మూకలు నిర్దాక్షిణ్యంగా బానోపై అఘాయిత్యానికి ఒడిగట్టారన్నారు . ఇటువంటి దారుణానికి పాల్పడిన దోషులను క్షమాబిక్ష పేరుతో జైలు నుండి విడుదల చేయించారన్నారు . "నారీ గౌరవం" అంటే ఇదేనా అని మోడీని నిలదీయాలన్నారు . సిగ్గుచేటైన విషయమేమిటంటే వారేదో గొప్ప ఘనకార్యం చేసినట్లు రేపిస్టులకు సన్మానాలు,

సత్కారాలు, కతువా, ఉన్నావ్ ఘటనలకు బాధ్యులైన నేరస్తులను సమర్థిస్తూ ప్రదర్శనలు చేయడం, బాదితులు మైనార్టీలకు చెందిన వారైతే ఏం చేసినా, ఎంతటి ఘోరాలకు పాల్పడినా మతం రంగు పులిమి నేరగాళ్ళకు అంటకాగడమేనా మోడీ సెలవిచ్చిన నారీశక్తి

గౌరవం అంటే అనీ ఆమె అన్నారు.

మణిపూర్లో రెండు జాతుల మధ్య చిచ్చు రగిల్చి మహిళలను వివస్త్రలను చేసి ఊరేగించారన్నారు . అమానుషంగా, అమానవీయంగా మహిళలపై జరుగుతున్న దాడులను, అత్యాచారాల ఘటనలను చూసి లోకమంతా అన్యాయమని కోడై కూసిందన్నారు . పైగా అక్కడి ప్రభుత్వం దాడులు చేసిన వారి పక్షాన నిలబడి వారు చేసిన దారుణాలు బయటకు రాకుండా చేసిందన్నారు . మణిపూర్లో మహిళలను విచారించలేదన్నారు . అక్కడి ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి మోడీ బాధ్యతా రహితంగా చోద్యం చూశారు కాలు కదపలేదన్నారు . పెదవి విప్పలేదన్నారు . కర్ణాటకలో హిజాబ్ ధరించిన వారిపై అక్షలు విధించి, ముస్లిం అమ్మాయిలు చదువుకోకుండా ఆటంకం కలిగించారన్నారు . జైశ్రీరాం అంటూ అల్లరి మూకలు అరాచకాలకు పాల్పడ్డారన్నారు . ఇవన్నీ మనువాద భావజాలాన్ని ప్రోత్సహించడం, పెంచి పోషించటంలో భాగమే, సాంప్రదాయం, సనాతన ధర్మం పేరిట ఒకనాడు స్త్రీల పాలిట శాపంగా మారిన దురాచారాలు, రాజారాంమోహన్ రాయ్, గురజాడ అప్పారావు లాంటి సంఘ సంస్కర్తల కృషి ఫలితంగా రూపుమాపబడ్డాయన్నారు . మరలా వీటిని పునరావృతం చేసే ఆలోచన తప్ప మరోకటి కారదనీ ఆమె అన్నారు. ఈ సమావేశంలో పి ఓ డబ్ల్యు వైరా డివిజన్ కార్యదర్శి నూణావత్ నీల,డివిజన్ నాయకులు మరియమ్మ, సాయమ్మ,ఎల్లండి సుభద్ర, గండికోట నాగేంద్ర,మారోని తదితరులు పాల్గొన్నారు.

# సి ఎమ్ ఆర్ బియ్యం, ఎఫ్ సి ఐ కి డెలివరీ వేగవంతం చేయాలి

## పౌరసరఫరాల శాఖ కమిషనర్ చౌహాన్

మెదక్ ప్రజా గొంతుక న్యూస్:

శనివారం హైదరాబాదు నుండి పౌరసరఫరాల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఖరీఫ్ 2023-24 సీజన్ కి సంబంధించి సి ఎమ్ ఆర్ బియ్యం ఎఫ్ సి ఐ కి డెలివరీ మరియు రబీ 2022-23 సీజన్ కి సంబంధించి టెండర్ అయిన ధాన్యం అప్పగింతపైన పౌర సరఫరాల కమిషనర్ అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, జిల్లా పౌర సరఫరాల అధికారులు మరియు జిల్లా మేనేజర్, పౌర సరఫరాల కార్పొరేషన్ తో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం ఏర్పాటు చేశారు. మెదక్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం

నుండి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు వెంకటేశ్వర్లు పౌర సరఫరాల అధికారులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారుఅన్ని జిల్లాల్లోని మిల్లర్లు బియ్యం డెలివరీ వేగవంతం చేసి త్వరగ వానాకాలం ధాన్యం బియ్యం అప్పగించాలని మరియు టెండర్ పూర్తి అయిన యాసంగి రభి 2022-23 ధాన్యం వెనువెంటనే అప్పగించేలా చర్యలు తీసుకోవాలని బియ్యం డెలివరీలో జిల్లాలను ముందు వరుసలో నిలపాలని, రోజు వారి బియ్యం పంపిణీపై సమీక్ష చేసి రోజు వారి నివేదికలు అందజేయాలని అదనపు కలెక్టర్లకు, పౌర సరఫరాల అధికారులు మరియు జిల్లా మేనేజర్లకు కమిషనర్ సూచించారు.ఈ సమావేశంలో అదనపు (రెవిన్యూ) వెంకటేశ్వర్లు , జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి మరియు జిల్లా మేనేజర్, సివిల్ సప్లై కార్పోరేషన్ వారు



పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో
# పంజుగుల గ్రామ పేద కుటుంబానికి స్టీల్ సీకు,ఇసుక,కంకర సిమెంటు అందజేత

ప్రజా గొంతుక :కల్వకుర్తి



బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి జడ్పిటిసి %డ% ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో శనివారం కల్వకుర్తి మండలం లోని పంజుగుల గ్రామానికి చెందిన పెరుమాళ్ళ నీలమ్మ – వెంకటేష్ ఇంటి నిర్మాణం కొరకు గతంలో ఇటుకలు, సిమెంటు, ఇసుక ఇవ్వడం జరిగింది. రేపు ఇంటి స్లాబ్ వేయుట గురించి స్లాబుకు సరిపడా స్టీల్ సీకులు,ఇసుక,కంకర మరియు సిమెంటును ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వెంకటేష్ అన్న గారు అందించడం జరిగింది. ఈ సందర్భంగా పేరుమాళ్ళ నీలమ్మ మాట్లాడుతూ వెంకటేష్ అన్న ఒక దేవుడులా ప్రత్యక్షమై తన ఇంటి నిర్మాణం కోసం అన్ని రకాలుగా అండగా నిలిచారని నాలాంటి గుడిసెలలో ఉండే పేద వారికి ఇల్లు కట్టుకోవడం ఒక కలల ఉండేదని అలాంటిది ఈరోజు ఇల్లు కట్టుకుని నా కలను నిజం చేసిన దేవుడు ఉప్పల వెంకటేష్ అన్నని పంజుగుల గ్రామ వాసి పెరుమాళ్ళ నీలమ్మ వెంకటేష్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్ , గోపాల్ ,రాము, నాగరాజు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కన్న తండ్రినే కడతేర్చిన కసాయి కొడుకు

పాపన్నపెట్ ప్రజా గొంతుక న్యూస్:

పాపన్నపేట : తరచూ కుటుంబీకులతో గొడవ పడుతున్నాడని విసుగు చెందిన కొడుకు కన్న తండ్రినే కడతేర్చిన సంఘటన మండల పరిధిలోని రామతీర్థం గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. పాపన్నపేట మండల పరిధిలోని రామతీర్థం గ్రామానికి చెందిన సంగెమ్ ప్రేమానందం(37)కు భార్య సుగుణమ్మ, ఇద్దరు కుమారులు సందీప్, చింటూ ఒక కూతురు సంపూర్ణ సంతానం ఉన్నారు. గత కొన్ని రోజులుగా ప్రేమానందం తరచూ కుటుంబీకులతో గొడవ పడుతున్నాడు.

గ్రామంలో పెద్దల సమక్షంలో పంచాయితీలు జరిగినా గొడవలు సద్దుమనగలేదు. దీంతో సుగుణమ్మ తన పిల్లలతో కలిసి తన పుట్టినిల్లు రెడ్డిపల్లిలో ఉంటూ ఇటీవలే వచ్చింది. గత మూడు రోజుల క్రితం ఇంట్లో మళ్లీ గొడవ చోటుచేసుకుంది. దీంతో సుగుణమ్మ మరలా తన పుట్టింటికి వెళ్లిపోయింది. ప్రేమానందం మాత్రమే ఇంటి వద్ద ఉంటున్నాడు. దీంతో విసుగు చెందిన పెద్ద కుమారుడు సందీప్ తన తండ్రిని ఎలాగైనా హత్య చేయాలని భావించాడు. శనివారం గ్రామానికి వచ్చి ఇంట్లో ఉన్న తాత ప్రసాద్ ను ఇంటి బయటకు వెళ్లగొట్టి తలుపులు మూసివేసి ప్రేమానందంను వాటర్ హీటర్ తో కొట్టాడు. అనంతరం చున్నీతో మెడకు ఉరివేసి చంపేశాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు, క్లూస్ టీం బృందం ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించి మృతుడు ప్రేమానందం తండ్రి ప్రసాద్ ఫిర్యాదు మేరకు



కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ వివరించారు.

# బలరాం నాయక్ ని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలి.ఇర్పాశాంత

ప్రజా గొంతుక న్యూస్/భద్రాద్రి
కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి



సంక్రాంతి పండగ ముందు వచ్చి గంగిరెడ్లు లాడించేవారు. వచ్చినట్లు ఉంది ఈ బి ఆర్ ఎస్ పార్టీ ఎంపీ మాలోత్ కవిత,ఎమ్మెల్సీ తాత మధుసూదన్, బిఆర్ఎస్ అధ్యక్షుడు రేగా కాంతారావు తీరు ఉంది. ఒక ప్రక్క కాంగ్రెస్ పార్టీ సుపరిపాలనను అందిస్తూ అభివృద్ధిలో ముందుకు అడుగులు వేస్తుంటే మేడిగడ్డ లాంటి నాసిరకం కట్టడాలను నిర్మించి ప్రజల సొమ్ము వృధా చేసింది మీరు కాదా అని చర్ల జడ్పిటిసిశాంత ప్రశ్నించారు.ఎంపీ ఎన్నికలు ముందుకు వస్తున్నాయని ప్రజలను ఓట్లు అడగడానికి మీటింగ్ ఏ మొహం పెట్టుకొని వచ్చారు?ఎంపీ మాలోత్ కవిత కి చర్ల మండలానికి వచ్చే అర్హత ఉందా అని ప్రశ్నించారు.వరదల సమయంలో కనీసం నియోజకవర్గం వైపు చూడని నాయకులు అందరూ కలిసి మీరు మీటింగ్ పేరు తో చర్లకు వచ్చి దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా మాట్లాడటం మీకు తగునా? ఇక మాజీ ఎమ్మెల్యే%డ% బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గురించి, పార్టీ మారే వారి గురించి మాట్లాడే మీరు గతంలో ఏ పార్టీ నుంచి గెలుపొంది అప్పటి టిఆర్ఎస్ పార్టీలో చేరారో ఒక్కసారి గుర్తు తెచ్చుకోండి. ప్రస్తుత ఎమ్మెల్సీ తాత మధుసూదన్ కి నియోజకవర్గ సమస్యలు ఏమి తెలుసు? మా రాష్ట్ర మంత్రులను విమర్శించే స్థాయి నీకుందా? అని ప్రశ్నించారు. మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరిక బలరాం నాయక్ ని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని జడ్పిటిసి ఇర్పా శాత కోరారు.


# రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పలు పోలీస్ స్టేషన్లను పరిశీలించిన రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి



ప్రజా గొంతుక/ ఉప్పల్ ప్రతినిధి :

రాచకొండ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వివిధ పోలీసు స్టేషన్లలో అధికారులు మరియు సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించిన రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి. శనివారం రోజున మల్కాజిగిరి జోన్ పరిధిలోని నాచారం పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. స్టేషన్ లోని రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీటీవీ ల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ పద్మజారెడ్డి ఐపీఎస్, మల్కాజిగిరి ఏసిపితో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా వీరమాచినేని వినీల్



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నరసాపురం గ్రామానికి చెందిన వీరమాచినేని వినీల్ నియమితులయ్యారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య, ఇందుకు సంబంధించిన నియామక పత్రాన్ని వినీల్ కు అందజేశారు.

# సిపిఎల్ ప్రీమియం లీగ్ టోర్నమెంట్ ప్రారంభం



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని తంగడపల్లి డా,ముస్కు మధుసూదన్ రెడ్డి స్టేడియంలో ప్రీమియర్ లీగ్ (సిపిఎల్) టోర్నమెంట్ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు.ఆయనతో పాటు జడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,ఎంపిపి తాడూరి వెంకట్ రెడ్డి,జిల్లాకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బు రాజుగౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్,ఉబ్బువెంకటయ్య,కేతరాజు అచ్చయ్య, బొబ్బిళ్ళ మురళి,కామిశెట్టీభాస్కర్,కాసర్ల శ్రీనివాస్ రెడ్డి,సందగల్ల సతీష్ గౌడ్, పోలోజుశ్రీధర్ బాబు, రావుల స్వామి, మొగుదాల రమేశ్ గౌడ్,పందుల రాజేశ్,ఇప్పవెంకటేశం,చామకూర యాదయ్య,బత్తుల లింగుస్వామి,సురిగి శ్రీనివాస్ గౌడ్,చింతల సాయిలు,ఆలే చిరంజీవి,తోరుపునూరి నరసింహా గౌడ్,కందకట్ల చరణ్,రవి,అవులఏసు ఆర్గనైజర్ సుర్వి మహేష్ గౌడ్,కేతరాజు మహేష్,కేతరాజు శ్రీకాంత్,అబ్దుల్ సమద్, ప్రాంచేసర్స్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహా స్వామీ ఆశీస్సులతో చల్లగా ఉండాలి



షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"
బైర్కాన్ పల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు
లిహాజరైన మాజీ ఎమ్మెల్యే సి. ప్రతాప్ రెడ్డి, జడ్పిటిసి తాండ్ర విశాలాశ్రవణ్ రెడ్డి

**ప్రజా గొంతుక :షాద్ నగర్**

శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులతో నియోజక వర్గంలోని అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆకాంక్షించారు. శనివారం కేశంపేట మండలం లోని బైర్కాన్ పల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న షాద్ నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ మరియు మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి, కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాలా శ్రవణ్ రెడ్డి మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి మరియు బ్లాక్ ప్రెసిడెంట్ జగదీశప్ప మండల అధ్యక్షుడు వీరేశం, శ్రీధర్ రెడ్డి మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న అతిథులను స్థానికులు ఆలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. వేద మంత్రాల మధ్య వారిని ఆశీర్వదించారు.




## తెలంగాణలో 15 ఎంపి సీట్లు కాంగ్రేస్ పార్టీ తప్పకుండా గెలుస్తుంది




ఎన్.ఎస్.యూ.ఐ జనగామ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్

**ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:**

పట్టణంలోని 26వ వార్డు ఎన్.ఎస్.యూ.ఐ అధ్యక్షులు శ్రావణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో

ఎన్.ఎస్.యూ.ఐ జనగామ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ యువకులు అందరు రాజకీయాల్లోకి వచ్చి సమాజ సేవలో ముందుండాలని తెలిపారు.మన అవసరాల కోసం ఎవరి దగ్గరికో వెళ్లడం కంటే మరి పది మందికి సహాయం చేసే స్థాయిలో ఉండాలని కోరుకుంటున్న అన్నారు.రాబోయే ఎంపీ ఎలక్షన్స్ యువకులు రాష్ట్ర,దేశ భవిష్యతుని దృష్టిలో పెట్టుకొని కాంగ్రేస్ పార్టీకి అధిక ఓట్ల మెజారిటీ వచ్చేలాగా పని చేయాలని తెలిపారు.విద్యార్థులకు,యువకులకు ఎక్కడ ఎటువంటి సమస్య ఉన్న మేము అందుబాటులో ఉండి తమవంతు సహాయం చేస్తామని తెలిపారు.యువకులకు రాజకీయ ఆసక్తి ఉన్నవారికి మేము అన్ని రకాలుగా తోడుగా ఉంటామని తెలిపారు.ఈ సారి రాష్ట్రంలో కాంగ్రేస్ 15 సీట్లు తప్పకుండా గెలుస్తదని నమ్మకం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడితో పాటు టౌన్ అధ్యక్షులు కార్తిక్,ధీరజ్ గౌడ్,ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు హర్షనీయం

– ఆర్టీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్

**ప్రజా గొంతుక ప్రతినిధి/హైదరాబాద్:**




తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యం లో జరిగిన కేబినెట్ సమావేశంలో దారిద్ర్య రేఖకు దిగువ ఉన్న బడుగు బలహీన వర్గాలకు చెందిన కులాలను గుర్తిస్తు వారియొక్క ఆర్థిక ఎదుగుదలకు ప్రత్యేక కార్పొరేషన్ లు ఏర్పాటు చేయడం గర్వించదగ్గ విషయమని ఆర్టీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్ తెలిపారు.శనివారం హైదరాబాద్ లో మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ మొదటిసారిగ ముదిరాజ్ ల అభివృద్ధికి ప్రత్యేకమైన కార్పోరేషన్ ఏర్పాటు చేయడం పట్ల

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ముదిరాజ్ కులబాంధవుల తరపున అభినందనలు తెలిపారు.ఇందుకు సహకరించిన మంత్రి వర్గానికి,బిసిశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషణ సంబరాలు

**ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:**



మారాయిగూడెం సెక్టార్ పరిధిలోని కొత్తపల్లి పంచాయతీలోని దూగుట్ట అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షం సందర్భంగా సూపర్వైజర్ ధనలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం పోషణ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు నిర్వహించి, పోషణ ర్యాలీ పోషణ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ ధనలక్ష్మి మాట్లాడుతూ గ్రామాల్లో సహజంగా దొరికే ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, చిరుధాన్యాలు ఆరోగ్యానికి మంచివని, అవి రోగ నిరోధక శక్తి స్థాయిని పెంచుతాయని గర్భిణీలకు సూచించారు.ఈ కార్యక్రమంలో మారాయిగూడెం ఏఎన్ఎం లక్ష్మి, ఆశ, పాఠశాల ఉపాధ్యాయులు ఆదినారాయణ, పంచాయతీ సభ్యులు వెంకటేశ్వర్లు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్

**మెదక్ ప్రజా గొంతుక న్యూస్:**

ఎన్నికల వ్యయ వివరాలను పకడ్బందిగా నమోదు చేయాలి

అక్రమ నగదు, మద్యం పంపిణీ అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు

నగదు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమిషన్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి

ప్రతి రాజకీయ పార్టీ సభలు, ర్యాలీలను క్షుణ్ణంగా పరిశీలించి, ప్రతి ఒక వ్యయాన్ని నమోదు చేయాలి

ఎన్నికల వ్యయ వివరాలు నమోదు, ఎన్నికల కోడ్ ఉల్లంఘన లపై తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించిన కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి

రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో అధికారులు తమ ఎన్నికల విధులను నిజాయితీగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి

రాహుల్ రాజ్ అన్నారు.

శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎన్నికల వ్యయ వివరాల నమోదు, ఎన్నికల కోడ్ ఉల్లంఘన పై తీసుకోవాల్సిన చర్యలపై ఏ ఆర్ ఓ లు ఏ ఈ ఆర్ వో లు ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వెలెన్స్, వీడియో సర్వేలెన్స్, వీడియో వ్యూయింగ్ టీమ్, అకౌంటింగ్ టీమ్, లతో సమీక్షించారు.

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ మాట్లాడుతూ,రాబోయే పార్లమెంట్ ఎన్నికలను భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ప్రతి ఒక్కరికి సమానమైన హక్కు కల్పిస్తూ పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల పరిశీలక బృందాలు తమ విధులను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు.

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తరువాత ప్రజా ప్రాతినిధ్యం చట్టంలోని సెక్షన్ 28 ప్రకారం మనమంతా భారత ఎన్నికల కమిషన్ పరిధిలో విధులు నిర్వహించాల్సి ఉంటుందని, మనం ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని, మన పారదర్శకత ప్రతి అంశంలో స్పష్టంగా కనిపించాలని , ఎలాంటి రాజకీయ పార్టీల కార్యక్రమాల్లో అధికారులు, సిబ్బంది పాల్గొన కూడదని స్పష్టం చేశారు.

పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటుచేసిన ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఎన్నికల సమయంలో జరుగుతున్న ఉల్లంఘనలను, నగదు, మద్యం పంపిణీను గుర్తించడం, రిపోర్ట్ చేయడం ఆధారాలు సేకరించడం, రికార్డు చేయడం చాలా కీలకమని, సి-విజల్ యాప్, 1950 టోల్ ఫ్రీ నెంబర్, ఇతర మార్గాల ద్వారా వచ్చే సమాచారాన్ని బట్టి ఎన్నికల సమయంలో అక్రమ డబ్బు, నగదు సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.




విధుల్లో భాగంగా ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వలెన్స్ బృందాలు నగదు ,ఇతర ఆభరణాలు సీజ్ చేసినప్పుడు తప్పనిసరిగా వీడియో ఫుటేజ్ తీసుకోవాలని, ఏ మాత్రం నిర్లక్షం ప్రదర్శించ వద్దని సూచించారు

ఎన్నికలకు సంబంధించి అక్రమ నగదు, మద్యం పంపిణీ అరికట్టడమే మన లక్ష్యమని, సాధారణ ప్రజలకు అసౌకర్యం కలగకుండా వీలైనంత వరకు జాగ్రత్తలు వహించాలని అన్నారు. నగదు సీజ్ చేసే సమయంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని, నగదు సీజ్ చేసే సమయంలో ఎక్కడ అప్పీల్ చేయాలనే అంశం స్పష్టంగా తెలియజేస్తూ రశీదు అందించాలని అన్నారు.

వీడియో సర్వేలెన్సు బృందాలు ,వీడియో వ్యూయింగ్ బృందాలు, అకౌంటింగ్ బృందాలు ఎన్నికల నేపథ్యంలో జరిగే ప్రతి రాజకీయ సభలు, ర్యాలీలను క్షుణ్ణంగా పరిశీలించాలని, వినియోగించిన వాహనాలు, కుర్చీలు, స్టేజి, సౌండ్ ఏర్పాట్లు , భోజనం తదితర ప్రతి అంశాన్ని పరిశీలించి వివరాలు నమోదు, రికార్డ్ చేయాలని అన్నారు.అక్రమ నగదు, మద్యం పంపిణీ జరగకుండా జాగ్రత్తలు వహించాలని, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై అప్రమత్తంగా ఉంటూ ఆధారాలు సేకరించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిన తరువాత ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని ఎట్టి పరిస్థితుల్లోని ఎన్నికల విధుల్లో అలసత్వం వహించ రాదని ఎన్నికల విధులు నిర్వహించే అధికారుల వారి చేపట్టే విధుల వివరాలు గురించి తెలియజేశారు మెదక్ ఏ ఆర్ ఓ గా

ఆర్డీవో రమాదేవి, నర్సాపూర్

ఏ ఆర్ ఓ గా, జగదీశ్వర్ రెడ్డి ఆర్డిఓ , ఈవీఎం మేనేజ్మెంట్ మోడల్ ఆఫీసర్గా అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నోడల్ ఆఫీసర్గా జడ్పీ సీఈఓ సిహెచ్ ఎల్లయ్య, ట్రాన్స్

పోర్ట్ మేనేజ్మెంట్ నోడల్ ఆఫీసర్గా జిల్లా రెవెన్యూ అధికారి పద్మశ్రీని నియమించారు, ట్రైనింగ్ మేనేజ్మెంట్ నోడల్ ఆఫీసర్గా తూప్రాన్ ఆర్డీవో ఎం జై చంద్రారెడ్డి, బ్యాలెట్ పేపర్ పోస్టర్ బ్యాలెట్ నోడల్ ఆఫీసర్గా శ్రీనివాసరావు, కమ్యూనికేషన్ ప్లాన్ నోడల్ ఆఫీసర్ గా డిఎం సివిల్ సప్లై హరికృష్ణ ఉంటారని, శాంతి భద్రతల పరిరక్షణ నోడల్ ఆఫీసర్ గా

అడిషనల్ ఎస్పీ మెదక్ మహేందర్,

మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ ఆఫీసర్ గా జిల్లా విద్యాశాఖ అధికారి డి రాధా కిషన్, మెటీరియల్ మేనేజ్మెంట్ నోడల్ ఆఫీసర్ గా

డి గోపాల్ డి ఎస్. సి డి ఓ

సైబర్ సెక్యూరిటీ అండ్, ఐ.టి నోడల్ ఆఫీసర్గా ఏడి మత్స్య శాఖ అధికారి నరసింహారావు వ్యవహరిస్తారని పిడబ్ల్యుడి నోడల్ ఆఫీసర్గా జిల్లా సంక్షేమ అధికారి బ్రహ్మాజీ ఉంటారని, ఎక్స్పెండిచర్ మానిటరింగ్ నోడల్ ఆఫీసర్గా జిల్లా ఆడిట్ అధికారి జి రాకేష్ ఉంటారని,

నోడల్ ఆఫీసర్ ఫర్ మీడియా,

కే రామచంద్ర రాజు, డి పి ఆర్ ఓ వ్యవహరిస్తారని, ఎలక్ట్రో రోల్ రోల్ నోడల్ ఆఫీసర్ గా జిల్లా అటవీ అధికారి రవి ప్రసాద్, ఓటర్ హెల్ప్ లైన్ 1950 నోడల్ ఆఫీసర్గా జిల్లా వ్యవసాయ అధికారి

ఎం గోవింద్ ఉంటారని, అబ్జర్వర్ నోడల్ ఆఫీసర్గా జిల్లా పౌరసరఫరాల అధికారి సిహెచ్ బ్రహ్మారావు, పోలింగ్ వెల్ఫేర్ నోడల్ ఆఫీసర్ గా జిల్లా పంచాయతీ అధికారి యాదయ్యపోలింగ్ కేంద్రాలకు మౌలిక వసతులు కల్పన నోడల్ ఆఫీసర్ గా సర్దార్ సింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్ అండ్ బి విధులు నిర్వహిస్తారని అన్నారు. వీరందరూ ఎన్నికల ప్రవర్తన నియమాల్ని ఆచరిస్తూ పగడ్బందీగా నిర్వహించాలని చెప్పారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ మహేందర్ ఏ ఆర్ ఓ లు, ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వెలెన్స్, వీడియో సర్వేలెన్సు, వీడియో వ్యూయింగ్ టీమ్, అకౌంటింగ్ టీమ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయం

పోపా ఆధ్వర్యంలో సీఎం రేవంత్,కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:**

జనగామ జిల్లా కేంద్రంలో జనగామ పోపా అధికార ప్రతినిధి పిట్టల సతీష్ ఆధ్వర్యంలో పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకుగాను సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి,జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వేముల బాలరాజు మరియు జనగామ పోపా అధ్యక్షులు దోర్నాల వెంకటేశ్వర్లు, జనగామ జిల్లా పద్మశాలి సెల్ అధ్యక్షులు సామల పరమేశ్వర్ పాల్గొని మాట్లాడుతూ మొదటిసారిగా పద్మశాలిల అభివృద్ధికై పద్మశాలి కార్పోరేషన్ ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి,కాంగ్రెస్ ప్రభుత్వానికి హర్షం వ్యక్తం చేస్తూ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు.కాంగ్రెస్ గవర్నమెంట్ ఏర్పడ్డ తర్వాత 90 రోజుల్లోనే పద్మశాలీలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి మా జీవితాల్లో వెలుగులు నింపడం కోసం,మా జీవితాల్లో మార్పు కోసం,మా పద్మశాలిలు ఎదుగుదల కోసం మాయొక్క ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మాకు పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి,మరియు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కి జీవితాంతం రుణపడి ఉంటామని జనగామ జిల్లా పద్మశాలి కుటుంబ సభ్యులందరి తరపున కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో జనగామ పోపా ఉపాధ్యక్షులు ఏల జనార్ధన్,కాముని శ్రీనివాస్ బాబు,దోర్నాల కుమార్,పోపా సహాయ కార్యదర్శి లు మదాసు ఎల్లయ్య,నల్ల ఆంజనేయులు,మాజీ పోపా అధ్యక్షులు భోగ రాం దయాకర్,మచ్చ బాల నర్సయ్య,గుమ్మడవెల్లి సత్యనారాయణ,బింగి యాదగిరి, కాముని శ్రీనివాస్,చింతకింది నరేష్, గాడిపెల్లి సక్కుబాయి,చింతకింది వేణు మాధవ్,కాముని రాము,భీమనాదం హరీష్,బిర్రు సిద్దులు,వంగ రామస్వామి చిలకమరి రాజమౌళి, గర్ధస్ సోమేశ్వర్ చింతకింది శ్రీనివాస్,డి.జె అశోక్,అందే సరిత,వసంత,బిర్రు చంద్రకాంత్,బిర్రు నర్సింహులు తదితరులు పాల్గొన్నారు






# మరికల్ పాఠశాలలో మాక్ పోలింగ్ నిర్వహణ కార్యక్రమం

## పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు రవికుమార్

**ప్రజాగొంతుక,చౌడాపూర్:**




శనివారం రోజున మండల పరిధిలోని జెడ్ పి హెచ్ ఎస్ మరికల్ పాఠశాలలో ఘనంగా మాక్ పోలింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయుడు తిరుపతయ్య చారి విద్యార్థులకు వివిధ గుర్తులు కేటాయించి ఎలక్షన్స్ కళ్లకుకట్టినట్లుచూపించారు.ఇందులో విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొని పోలింగ్ కేంద్రంలో ఓటుహక్కు ప్రాముఖ్యత ను తెలుసుకొనే విధంగా నమూనా ఓటింగ్ విధానాన్ని నిర్వహించారు.ఓటింగ్ తరువాత గెలిచిన అభ్యర్థి చే ప్రమాణస్వీకారంచేయించారు.ఈకార్యక్రమంలో పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయుడు రవికుమార్ మాట్లాడుతూ నేటి పిల్లలే రేపటి ఓటర్లు ప్రస్తుత సమాజంలో ఓటు హక్కు అనేది ఒక ఆయుధం,సమాజంలో ప్రతి ఒక్కరికి ఓటు వజ్రాయుధం,ప్రతి పౌరుడికి ఓటు ఎంతో కీలకం,ఓటు హక్కు పౌరుడి అస్తిత్వానికి ప్రతీక,ప్రపంచ స్థితి గతులను మార్చే శక్తి ఓటుకు ఉంది.కానీ చాలామంది ఓటును కేవలం ఎన్నికల ప్రక్రియగా,రాజకీయ తంతుగా భావిస్తున్నారు.రాష్ట్రం అభివృద్ధి చెంది మనం బాగు పడాలి అనే తాపత్రయం ఉండటమే కాదు,ఓటు ముఖ్యమే.అందుకే భారత ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని గుర్తించి ఓటు వేయాలి.ప్రస్తుత ప్రజాస్వామ్య వ్యవస్థలో పరిస్థితి, స్వార్థ రాజకీయాల కోసం కోట్ల రూపాయల డబ్బు ఉంటే చాలు ఎన్నికలలో టికెట్ ఇచ్చి ప్రోత్సహిస్తుంది.నోటును ప్రజలకు పంచి బలహీనపరిచి,గెలుపును పటిష్టం చేసుకుంటున్నాయి కొన్ని పార్టీలు.ప్రతి ఒక్కరు తన ఓటును ప్రలోభాలకు గురి కాకుండా నిర్భయంగా వినియోగించుకోవాలి.ప్రజాస్వామ్య బలోపేతానికి కృషి చేయాలి.ఓటు హక్కు ఎంతో పవిత్రమైనది దానికి ఎంతో సార్థకత ఉంటుంది.విలువైన ఓటును నోటుకు అమ్ముకోవద్దు. ఓటు విలువైన ఆయుధం,ప్రజల చేత,ప్రజల కొరకు పనిచేసే ప్రజా ప్రభుత్వమే 'ప్రజాస్వామ్యం'.మన దేశం సర్వ స్వతంత్ర, లౌకిక, సామ్యవాద,సర్వసత్తాక,ప్రజాస్వామిక దేశం.దేశంలోని ప్రతి ఒక్కరూ సమానం.అందరికీ సమాన స్వేచ్ఛ,హక్కులు రాజ్యాంగం ప్రకారం ఉంటాయి.మన జీవితాలను, తలరాతను మార్చేది ఎన్నికలు.మనం వేసే ఓటుతోనే నవ సమాజం నిర్మితమవుతుంది.మనం వేసే ఓటే మన భవిష్యత్తు, రాబోయే తరాల మనుగడ నిర్ణయించి నాయకుల తలరాతలను మారుస్తుంది.ఓటు దేశ దిశ, దశను మారుస్తుంది,విద్యార్థులు భవిష్యత్తు లో మీకు రాబోయే ఓటు హక్కు ను సక్రమంగా,సరైన విధానంలో ఉపయోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కె శ్రీనివాస్ రెడ్డిని కలిసి సిపిఐ నాయకులు



ప్రజా గొంతుక :శంషాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కె శ్రీనివాస్ రెడ్డిని సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలపడం జరిగింది

## ఎమ్మెల్సీ కవిత పై ఈడీ అక్రమ అరెస్ట్ ను ఖండిస్తూ నిరసన



ప్రజాతంతుక మార్చి 16 అశ్వరావుపేట నియోజకవర్గం గడ్డం వెంకటేష్

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఎమ్మెల్సీ కవితను ఈడీ అక్రమ అరెస్ట్ ను ఖండిస్తూ బి ఆర్ ఎస్ ములకలపల్లీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మోరంపూడి అప్పారావు ఎంపీపీ మట్ల నాగమణి బి అర్ ఎస్ సీనియర్ నాయకులు శనగపాటి సీతారాములు,కొండవీటి రాజారావు,కొమరయ్య,బిక్కుమళ్ల సుధాకర్,పుష్పాల చందర్ రావు,బైటి రాజేష్, వాడే నాగరాజు, గుర్రుం కృష్ణ,కర్నాటి రమేష్,బజ్జూరి కృష్ణ,నల్లబెల్లి వెంకటేశ్వర్లు,గుడపాటి సురేష్,సూరం పుల్లారావు,పొక్కిలి డేనియల్,రింగు బాలకృష్ణ,కొట్టె శేషు,కమ్మంపాటి శ్రీహరి,యేసుపాక వెంకటేశ్వర్లు,తంబళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని



-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు

భువనగిరి, మార్చి 16ప్రజా గొంతుక న్యూస్ బోనగిరి జిల్లా ప్రతినిధి:

ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే నోడల్ అధికారులను ఆదేశించారు.శనివారం నాడు సాయంత్రం 3.00 గంటలకు భారత ఎన్నికల సంఘం సార్వత్రిక ఎన్నికల షెడ్యూలు విడుదల చేసిన నేపథ్యంలో ఆయన వివిధ విభాగాల నోడల్ అధికారులతో సమావేశమైనారు.ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా క్షేత్రస్థాయిలో అమలు చేయాలని, 24, 48,72 గంటలలో నిబంధనల మేరకు ప్రభుత్వ కార్యాలయాలు, పబ్లిక్, ప్రయివేటు స్థలాలలో పోస్టర్లు,బ్యానర్లు, ఫ్లెక్సీలు, అడ్వర్టయిజ్మెంట్స్, కటౌట్స్ తొలగించాలని ఆదేశించారు. 1950 ద్వారా, కంట్రోల్ రూమ్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించాలని, అలాగే "సి" విజిల్ యాప్ ఫిర్యాదులను వంద నిమిషాలలో పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఎం.సి.సి. టీములు క్షేత్రస్థాయిలో నిబంధనలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సమావేశంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ షాలోం, నోడల్ అధికారులు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీరాముల నరసింహులు కుటుంబానికి జెల్ల పరమేష్ ఆర్థిక సాయం

రాజపేట మార్చి 16 ప్రజా గొంతుక న్యూస్ భువనగిరి జిల్లా ప్రతినిధి ):



గజ్వేల్ కు చెందిన శ్రీరాముల నర్సింలు కుటుంబానికి రాజపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన దాత జెల్ల పరమేష్ శనివారం 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. జర్నలిస్టు తిప్పారం కనకయ్య ఆధ్వర్యంలో సోషల్ మీడియాలో శ్రీరాములు నర్సింహులు పరిస్థితిని తెలియజేయగా జెల్ల పరమేష్ మానవత్వం చాటుకుంటూ ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టు తిప్పారం కనకయ్య, రాజపేట మండల జర్నలిస్టులు జెల్ల పరమేష్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

# ధ్వజస్తంభ ప్రతిష్టాపన మూడవ రోజు ఉత్సవాలు

ప్రజా గొంతుక గద్వాల టౌన్..........



జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణ సమీపంలోని నది అగ్రహారం వద్ద గల శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం నాటిధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలు మూడవ రోజుకు చేరాయి. మొదటి రోజైన గురువారం నాడు ఉదయం ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవాలు ప్రారంభం అయ్యాయి. స్వస్తిశ్రీ శోభాకృత నామ సంవత్సరం ఫాల్గుణ ఈనెల 14న గురువారం నాడు ఉదయం పుణ్యా వచనం, మాతృక పూజనం యాగశాల ప్రవేశం, గౌరసర్ప వీకనం, దేవత ఆహ్వానం, అగ్ని ప్రతిష్టాపన. శాంతి హోమం, జలాధివాసము, స్వస్తి, మహా మంగళహారతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా ఈనెల 15న శుక్రవారం ఉదయం ఆవాహిత దేవత హోమం, ధాన్యాదివాసం. మహాస్నపనం, శయ్యాదివాసం, స్వస్తి, మహా మంగళహారతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈనెల 16న శనివారం ఉదయం శాంతి హోమం, గర్త పూజ, అమృత సిద్ధి యోగం లో యంత్ర, ధ్వజ, గరుడ, నాగ ,బలిపీఠ, ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట ,బలిహరణం ,నేత్ర నీలనం, మహా పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజాది కార్యక్రమాలు ఆలయ పూజారి ప్రసన్న చారి ఆధ్వర్యంలో ఇతర పూజారులతో కలిసి నిర్వహించడం జరిగింది. ఈ ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పూజాది కార్యక్రమాల అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈ పూజాది కార్యక్రమాలు, ప్రతిష్టాపనలు, అన్నదానం తదితర కార్యక్రమాలు జరిగాయి. ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాల్లో భాగంగా నిర్వహిస్తున్న ఈ మొదటి రోజు గురువారం, రెండవ రోజు శుక్రవారం , మూడవరోజు శనివారం నాడు జరిగిన కార్యక్రమాలకు భక్తులు పెద్ద సంఖ్యలో దేవాలయానికి వచ్చి ఈ కార్యక్రమాలలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. గద్వాల పట్టణ ప్రజలతోపాటు పరిసర గ్రామాల ప్రజలు ఈ కార్యక్రమాలకు వచ్చారు. మొదటిరోజు, రెండవ రోజు, మూడవరోజు ఈ

# పార్లమెంట్ ఎన్నికలు పటిష్టంగా నిర్వహించాలి

-రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

భువనగిరి, మార్చి 16ప్రజా గొంతుక న్యూస్ బోనగిరి జిల్లా ప్రతినిధి:



పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్లకు తెలిపారు .

శనివారం నాడు ఆయన రాష్ట్ర డిజిపి రవిగుప్తాతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, జిల్లా పోలీసు సూపరింటెండెంట్లతో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ ప్రక్రియను సమీక్షిస్తూ, ఈరోజు భారత ఎన్నికల సంఘం పార్లమెంట్ సాధారణ ఎన్నికల షెడ్యూలు విడుదల చేసిందని, ఎన్నికల నిబంధనలను అమలుచేస్తూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అన్ని స్థాయిలలో ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. 24, 48, 72 గంటలలో నిర్వహించాల్సిన పనులు చేయాలని, ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో సర్వైలెన్స్, వీడియో వీవింగ్ టీములు క్షేత్రస్థాయిలో పటిష్ట పర్యవేక్షణ చేయాలని, కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబరు 1950, కంట్రోల్రూమ్, సి విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను పరిష్కరించాలని, జిల్లా స్థాయిలో 24 గంటలు కంట్రోల్ రూమ్ పనిచేయాలని తెలిపారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ నిర్వహించాలని, వల్నరబుల్ మ్యాపింగ్ నిర్వహించాలని, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వివరాలు పంపాలని తెలిపారు. ప్రతి రోజూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై తీసుకున్న చర్యలను, ఫిర్యాదులను సకాలంలో పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. లా అండ్ ఆర్డర్ బందోబస్తు పటిష్టంగా చేపట్టాలని, అంతరాష్ట్ర, సరిహద్దు చెక్ పోస్టులలో నిఘా ఏర్పాట్లు చేయాలని, ప్రతి రోజూ లిక్కర్ అమ్మకాలపై నిఘా ఉంచాలని తెలిపారు. ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఇవిఎం ప్రదర్శనల కేంద్రాల ఏర్పాటుతో ఓటు వేసే విధానంపై ప్రజలకు అవగాహన కలిగించాలని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ తో పాటు, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన వివరాలను మీడియా తో పాటు, రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయాలని, సువిధ ద్వారా ఇచ్చే అన్ని అనుమతులకు తగు ఏర్పాట్లు చేయాలని, ప్రజాప్రతినిధ్య చట్టం కింద 129 సెక్షన్ పై అందరికీ అవగాహన కల్పించాలని, శాంతి భద్రతలు, పోలింగ్ సిబ్బందికి శిక్షణ, బందోబస్తు ప్రణాళిక, ఎన్నికల వెబ్ పోర్టల్ అప్డేట్ చేయడం, నగదు, మద్యం సీజ్ చేయడం, ఎన్నికల ప్రవర్తనా నియమావళి తు.చ తప్పకుండా అమలు చేయడం, ఎన్నికలపై వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించడం వంటి అంశాలపై దృష్టి సారించాలని కోరారు. వీడియో కాన్ఫరెన్సో జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే, డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేశ్ చంద్ర, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ షాలోం, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రెస్ మీట్

## ఎమ్మెల్యే జారే

ప్రజా గొంతుక మార్చి 16 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి గడ్డం వెంకటేష్



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రెస్ మీట్ నిర్వహించిన అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రం లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాల అమలు,మరియు నియోజకవర్గం లో ఈ వంద రోజుల్లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు.గెలిచిన మూడు నెలల్లో సీసీ రోడ్ల నిర్మాణం పాఠశాలల అభివృద్ధి తాగునీటి సమస్యల పరిష్కారం.డ్రైనేజీ వ్యవస్థ గవర్నమెంట్ హాస్పిటల్స్ లో మౌళిక సదుపాయాలు అనారోగ్యం తో ఉన్న నిరుపేదలకు ట్రీట్మెంట్ కోసం ఇచ్చిన ఎల్ ఓ సి లు రహదారుల మరమ్మత్తులు.అలాగే మీ ఎమ్మెల్యే మీ ఇంటికి,ప్రతిరోజూ ప్రజాపాలన వంటి కార్యక్రమాల ద్వారా ఈ మూడు నెలలలో చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సహకారంతో నియోజకవర్గ ప్రజలకు వివరిస్తున్న అశ్వారావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు జారే ఆదినారాయణ.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు ఎంపీటీసీలు మాజీ సర్పంచులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ప్రాజెక్టు అనుముల పరిధిలో, అంగన్వాడీ కేంద్రాలలో పోషణ అభియాన్

ప్రజా గొంతుక న్యూస్ /షేక్ షాకిర్ /హాలియా మున్సిపాలిటీ









నల్లగొండ జిల్లా అనుముల మండలం హాలియా3 ,హాలియా 1,అంగన్వాడీ కేంద్రంలలో పోషణ అభియాన్ లో భాగంగా పోషణ పక్షం కార్యక్రమము 9వ తేదీ నుండి 23వ తేదీ వరకు కార్యక్రమాలు నిర్వహించాలని ,సీడీపివో గంధం పద్మావతి మీటింగ్ నిర్వహించి షెడ్యూలు ఇవ్వడం జరిగింది పోషన్ బి, పడాయి బి, గిరిజన సాంప్రదాయ ప్రాంతీయ మరియు స్థానిక ఆహార పద్ధతులు గర్భిణీలు బాలింతలు మరియు చిన్నారులకు ఆహార ఆచరణలు వాటి లక్ష్యసాధనకు ఇట్టి కార్యక్రమము చేపట్టారు ఇందులో వివిధ శాఖలు ప్రజాప్రతినిధులు సమన్వయంతో సహకారంతో పోషణ పక్షం లో భాగస్వాములు కావాలని అలాగే నీటి వృధాచేయకుండ, నీటిని సంరక్షించుకోవాలి, సురక్షితమైన నీటిని అందేలా చూడాలి, ప్లాస్టిక్ వాడకం నిషేధించాలి, రక్తహీనత లేకుండా పండ్లు,ఆకుకూరలు, కూరగాయలు , చిరుధాన్యాలు ఉపయోగించేలా చూడడం, పరిశుభ్రతపాటించడం అలాగే చిన్న పిల్లల ఎత్తు, బరువు, జబ్బ చుట్టూ కొలతలు, అంగన్వాడీ కేంద్రాలలో తీయించుకోవాలి, పిల్లల యొక్క పోషణ స్థాయి అంచనా వేయడం జరుగుతుంది, పిల్లలకు బాల్య రంభవిద్య గురించి, అన్ని రంగాలలోని ,ఉపాధ్యాయులకు ప్రజాప్రతినిధులకు తెలియజేసి అమలు జరిగేలా చూడడం, ఆటపాటల ద్వారా విద్య నేర్పించడం పోషకాహార ప్రాధాన్యత ని పెంచడం చిన్నవయసు నుండి చదువుపై ఆసక్తిని పెంపొందించడం చేయాలని చెప్పడం జరిగింది, తదుపరి మహిళలచే ప్రతిజ్ఞ హ్యాండ్ వాష్ గురించి చెప్పడం జరిగింది, ర్యాలీ నిర్వహించడం జరిగింది, కార్యక్రమంలో ఏ సి డి పి వో,సువర్ణ,సూపర్వైజర్ రమాదేవి, అంగన్వాడీ టీచర్స్, నర్మద,కల్పన,విజయ,మహిళలు ,పిల్లలు, పాల్గొనడం జరిగింది.

# కాసిందేవిపేట గ్రామంలో సీసీ రోడ్డు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సీతక్క

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.



ములుగు మార్చి 16: ములుగు జిల్లాలోని కాసిందేవిపేట గ్రామంలో రూ 5 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం, యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు సీతక్క శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి హయాంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అభివృద్ధి పనులు మరిన్ని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో ములుగు జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, ములుగు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ చాంద్ పాషా, పి ఎ, సి ఎస్ వైస్ చైర్మన్ మర్రి రాజు, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎన్ని%శీ%డ్ల ప్రదీప్, మర్రి ఐలుమల్లు, బోయ రమేష్, ఇనుముల సుధాకర్, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# లోక్ సభ ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి






- జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

కేంద్ర ఎన్నికల సంఘం లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ ను ప్రకటించిన దృష్ట్యా జిల్లాలో ఎన్నికల నిర్వహణపై

తీసుకోవాల్సిన చర్యలు,ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై అనుసరించాల్సిన విధులపై చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ వికాస్ రాజ్,డిజిపి రవిగుప్త,లు హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు,ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, తీసుకోవాల్సిన చర్యలు,విధులపై దిశానిర్దేశం చేశారు.జిల్లా నుంచి జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్,అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్, సహాయ రిటర్నింగ్ అధికారి 100–పాలకుర్తి అండ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్, సహాయ రిటర్నింగ్ అధికారి 098–జనగామ ఆర్డీఓ డి.కొమురయ్య,సహాయ రిటర్నింగ్ అధికారి 099– ఘనపూర్ (స్టేషన్) ఆర్డీఓ డిఎస్. వెంకన్న లతో కలిసి పాల్గొన్నారు.అనంతరం జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు,రాష్ట్ర ఎన్నికల అధికారి సూచనల మేరకు జిల్లాలో ఎన్నికల ప్రవర్తనాలు నియమావళి తక్షణమే అమలులోకి వస్తుందని,ఇట్టి నియమావళిని అనుసరించి అందరు అధికారులు తమ తమ విధులను నిర్వహించాలని,ఎలాంటి జాప్యం లేకుండా కేంద్ర ఎన్నికల సంఘం నుంచి వచ్చిన సూచనలను ఎప్పటికప్పుడు పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్,పబ్లిక్ మీటింగ్ అనుమతులు,ఎక్స్పెండిచర్ మానిటరింగ్ కమిటీ,మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ, జిల్లా గ్రీవెన్స్ కమిటీ,చెక్పోస్టుల ఏర్పాటు నిర్వహణ,సోషల్ మీడియాలలో వచ్చే తప్పుడు వార్తల నియంత్రణ,ప్రభుత్వ కార్యాలయాలలో ఎన్నికల నిబంధనల ప్రకారం ఎలాంటి ప్రచార సామాగ్రి లేకుండా చూసుకోవాలని,పోలింగ్ కేంద్రాల పరిశీలన,సిబ్బంది కేటాయింపులు, తదితర ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రతి ఒక్క పనిని పకడ్బందీగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సూపరిండేంట్ శ్రీనివాస్,సంబంధిత సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వాయర్ల నుండి నీళ్లు విడుదల

ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం



జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి చొరవతో బొమ్మకూర్ రిజర్వాయర్ నుంచి వెల్దండ, లద్దునూర్, తపస్పల్లి రిజర్వాయర్ కు పంపింగ్ నీటి విడుదలను బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ నాయకులు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నూకల బాల్రెడ్డి మాట్లాడుతూ ఎండాకాలం కావడంతో రైతుల పంట పొలాలకు నీరు అందించాలని లక్ష్యంతో నీటి విడుదల చేశారు, నీరు రావడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు, కాంగ్రెస్ పార్టీ రైతుల ప్రభుత్వమని, రైతుల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నదని, రైతుల పంట పొలాలు ఎండనివ్వబోమని, అన్నారు ఈ కార్యక్రమంలో, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పిన్నింటినారాయణరెడ్డి, బచ్చన్నపేట మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, ఎంపీటీసీ మహమ్మద్ మసూద్, దేవస్థాన చైర్మన్ గాలి కృష్ణ,చల్ల రమేష్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు మైపాల్ రెడ్డి, గంగరబోయిన మహేందర్, బోన కొల్లూరు కేసిరెడ్డిపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు, తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రాజకీయ కక్ష సాధింపులో భాగమే కవిత అరెస్ట్

## బిజెపికి తెలంగాణలో ప్రజలు బుద్ధి చెప్తారు

ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం



ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టును నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా జనగామ నియోజకవర్గంలోని బచ్చన్నపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ శ్రేణులు ఎమ్మెల్సీకవిత నువెంటనే విడుదల చేయాలని నిరసన తెలుపుతూ డిమాండ్ చేశారు,అనంతరం మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి మాట్లాడుతూ రాజకీయ కక్షతోనే బిజెపి కాంగ్రెస్ పార్టీలు కలిసి బీఆర్ఎస్ ను ఈడి కేసులతో బెదిరించాలని చూస్తున్నాయని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, పిఎసిఎస్ వైస్ చైర్మన్,మద్దికుంట రాధారెడ్డి, మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, కోఆప్షన్ సభ్యులు షబ్బీర్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దూడల కనకయ్య గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు వద్దేపల్లిఉపేందర్ రెడ్డి ,బిఆర్ఎస్ నాయకులు,జిల్లా సందీప్, కొప్పురపు శ్రీనివాసరెడ్డి, గోవర్ధన్ రెడ్డి,గంధ మల్ల నరేందర్, తదితరులు బి ఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధియే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

## నూతన సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం



గ్రామాల అభివృద్ధియే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని పోచన్నపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అకిరెడ్డి శ్రీధర్ అన్నారు .నూతన సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, మండల ఇన్చార్జ్ నూకల బాల్రెడ్డి చొరవతో పోచన్నపేట గ్రామంలో అభివృద్ధి పనులో భాగంగా సిసి రోడ్ నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగిందని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామస్థాయి నుండి అభివృద్ధి జరుగుతుందని తెలియజేశారు. కొమ్మూరి ప్రతాపరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా నల్ల మహేందర్, ఉత్సవ కమిటీ డైరెక్టర్ శివరాములు, బాలస్వామి ,ఎల్లేష్, ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాగ దేవత విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమం పూర్తి



ప్రజా గొంతుక గద్వాల టౌన్:

..నది అగ్రహారం శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో

శనివారం రోజు ధ్వజస్తంభ గరుడల్వార్ ప్రతిష్ఠతో పాటు షోడశ నాగులను (16 నాగదేవత విగ్రహాలను) ప్రతిష్టించే కార్యక్రమం జరిగింది అని నది అగ్రహారం దేవాలయ కమిటీ వారు తెలియజేశారు. ఏ విధమైన నాగదోషాలు ఉన్న తొలగిపోయే విధంగా ఈ 16 నాగులను ప్రతిష్టించి శక్తిని దిగునీకృతం చేసి పూజించిన భక్తాదులకు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు సంప్రాప్తించుటకు ఈ కార్యక్రమం తలపెట్టడమైనదని వారు పేర్కొన్నారు. శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయానికి వచ్చే భక్తులు శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కలు చెల్లించుకోవడంతోపాటు ఆలయ ప్రాంగణంలోనే కొత్తగా ప్రతిష్ట చేసిన ఈ నాగదేవతల విగ్రహాలను దర్శించుకోవచ్చుని, పూజలు చేసేవారు పూజలు చేయవచ్చుని వారు తెలియజేశారు.

# పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు బహూకరణ



రాజాపేట, మార్చి 16 ప్రజా గొంతుక న్యూస్ భువనగిరి జిల్లా ప్రతినిధి:

రాజాపేట మండలం నెమిల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చ%జ%దువుతున్న విద్యార్థులకు శనివారం గ్రామ మాజీ వార్డ్ మెంబర్ మార్కశివ ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రి అంద చేశారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ మంచి మార్కులతో ఉత్తీర్ణులై ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. గ్రామ యువకులు అనిల్ ,మనీ, జ్ఞానేందర్ ,రమేష్, రాజు, భాస్కర్,శ్రవణ్, పాల్గొన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి హాల్ టికెట్లను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే సుధాకర్ రావు కుటుంబాన్ని పరామర్శించిన ఝాన్సీ రెడ్డి



పెద్దవంగర మార్చ్ 16(ప్రజా గొంతుక )

చెన్నూరు (ప్రస్తుత పాలకుర్తి )నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్ రావు కుటుంబాన్ని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హనుమండ్ల పరామర్శించారు. సుధాకర్ రావు ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు.కాగా మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం వడేకొత్తపల్లి గ్రామంలో సుధాకర్ రావు కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆమె వెంట ప్రవీణ్ రావు,శైలా రావు ఉన్నారు.

# జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అల్పాహార వితరణ



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

వనపర్తి రజిత పుట్టినరోజు సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అల్పాహారం అందించి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్,ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజు మాట్లాడుతూ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో ప్రజలు యువత నిలువ నీడలేని నిరాశ్రయులకు అనాధలకు సంవత్సరంలో ఒక్కరోజైనా ఆకలి తీర్చేందుకు ముందుకు వస్తున్నారని,భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని,భారత దేశంలో ఆకలి చావులు లేకుండా ప్రతి ఒక్కరు బాధ్యతతో ముందుకు వచ్చి మీ గ్రామాలలో మీ పట్టణాలలో ప్రతి ఒక్కరు చైతన్యంతో సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ సేవా కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులలో తాడూరి సంతోష్ రాజు,మద్దెల కార్తీక్,బింగి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.